Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : P.O. Box : 2, Old Dairy Form (Po)
VISAKHAPATNAM-530 040
ANDHRA PRADESH, INDIA.

RNI APTEL /2006/17980
(REGISTRAR OF NEWS PAPERS FOR INDIA)
www.christavanaadu.com

Published from VISAKHAPATNAM | సంపుటి : 5 | సంచిక : 10 & 11 | ఎడిటర్ : వై.కనకరాజు | 2011 జనవరి 1-15 | పేజీలు : 16 | వెల : 10/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




# సర్వలోకనాధుడు

దేవుడే సర్వలోకాలకు నాధుడని బైబిలు ఘంటా పథంగా చెబుతుంది. ఆధ్యాత్మికులకు ఈ విషయం ఆక్షేపణీయం గాదు. లోకాలెన్నని ఎవర్నైనా ప్రశ్నిస్తే... ఆ మాత్రం ఈ మాత్రం తెలిసినవారు, విన్నవారు మాత్రమేగాక రకరకాల పుస్తకాలను, గ్రంథాలను చదివిన వారు వాటిని బట్టి లోకాలు అన్ని, ఇన్ని అని రకరకాల అంకెలు చెబుతుంటారు. ఎవరెలా అనుకున్నా... బైబిలును కలిగి చదివి గ్రహించినవారు కచ్చితంగా పరలోకము, భూలోకమును గూర్చి సంపూర్ణంగా చెప్పగలరన్నది మన నమ్మకం. క్రైస్తవులమైన మనం బైబిలును అంతగా విశ్వసిస్తాం. భూమి ఓ గ్రహం, దాన్ని బైబిలు భూలోకమంటుంది. అలాగే విశ్వంలో లెక్కింపజాలని నక్షత్ర గ్రహ సముదాయాలున్నాయి. ఆ లెక్కన వాటిని ఒక్కోటి ఒక్కో లోకంగాను లెక్కించొచ్చు. సర్వలోకాలకు నాధుడు దేవుడే. ఆయన అదుపాజ్ఞలలోనే సర్వలోకాలు చలిస్తున్నాయి. ఏదీ ఆయన ఆజ్ఞను మీరుట లేదు. ఇది ఆలోచించువారికి సంభ్రమాశ్చర్యం. కానీ ఆయనకు స్వరూపాలమై.. ఆయన కుమారులు కుమార్తెలుగా ఈ లోకాన ఉన్న మనుష్యుల్లో ఎందరు ఆయన మాటలను వింటున్నారు? మరెందరు వాటికి లోబడుతున్నారు? ఆలోచించాలి. మనసుకు ప్రశాంతత చేకూరేది ఆధ్యాత్మికతలోనే. అందునా దేవుని వాక్యము (మాటలు) లోనేనన్నది నిర్వివాదాంశం!

2లో

నూతన సంవత్సర శుభాకాంక్షలతో పాఠకులకు క్రైస్తవనాడు ఇచ్చే కానుక క్రీ.శ. 2011 క్యాలండర్లు. ఈ సంచికతోబాటు అందుకోండి!




North East West South

## CBCNC ఆస్తులు కాపాడండి!



దివంగతనేత వైయస్ రాజశేఖరరెడ్డి శిష్యులు క్రైస్తవ ఆస్తులైన సిబిసియన్‌సి భూములను కబ్జా చేస్తున్నారని ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డికి సిబిసియన్‌సి ట్రస్ట్ వారు కోరారు. 8లో..

## తెలంగాణ.... తప్పదా?!

8లో..

## జయసుధ మార్గం దేవుడే నిర్దేశిస్తాడట!



రాజకీయంలో తన భవిష్యత్తును దేవుడే నిర్దేశిస్తాడని సికింద్రాబాద్ ఎమ్మెల్యే జయసుధా కపూర్ అన్నారు. ఆమె గెలిచినప్పుడు మీడియాలో అట్టి సాక్ష్యాన్నే ప్రజలకిచ్చారు. 8లో..

**దేవోక్తి:** ప్రతివాడును తాను చేయు పనిని పరీక్షించి చూచుకొనవలెను. అప్పుడు ఇతరుని బట్టికాక తనను బట్టియే అతనికి అతిశయము కలుగును

**లోకోక్తి :** ఒక విషయం గురించి మనకు క్షుణ్ణంగా తెలిసినప్పుడే దాన్ని ఇతరులకు బోధించాలి. -ట్రియోన్ ఎడ్వర్డ్స్

## మరలా సాగుతున్న జగన్ యాత్ర



విశాఖజిల్లాలో వైయస్ జగన్ స్వల్ప విరామం తర్వాత తన యాత్రను కొనసాగిస్తున్నారు. ఓ వర్గం వారు జగన్ వెంట ఉన్నారు. 8లో..




❖ ప్రేమలేనివాడు పాలించలేడు. పాలించువాడు రక్తపాతానికి ఏకోశాన చోటియ్యడు.

❖ లోక కళ్యాణానికి కారణమయ్యే వాటిని వినే మంచి మనస్సు, గ్రహించే గుణం భావి జీవితానికి సోపానాలు. వాటిని జీవితంలో ఆచరిస్తే ఓ గొప్ప జీవితం మనదే అవుతుంది -వైకెయార్


**టూకీగా :**


- హిందు వివాహ చట్టం (హెచ్ఎంఎ) ప్రకారం మతాంతర వివాహం చెల్లదని ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. అలా వివాహం చేసుకున్నవారు హెచ్ఎమ్ఎ క్రింద ప్రయోజనాలు పొందలేరంది.
- తాయెత్తు ప్రకటనల్ని ఛానళ్లలో నిలిపేయాలని శాసన అనుగత చట్టనిర్మాణ కమిటీ ప్రభుత్వానికి సూచించింది.
- దళిత క్రైస్తవుల రిజర్వేషన్ల విషయమైన అంశం సున్నితము, ముఖ్యమైందని సుప్రీం కోర్టు పేర్కొంది. కులం అనే మాటకు ఉన్న అర్థాన్ని గురించి అధ్యయనం చేస్తామంది.
- కంప్యూటర్ ,టివి, ఫ్యాన్లను ఇకపై మనసుతోనే నియంత్రించే సాఫ్ట్‌వేర్‌ను ఫ్రెంచ్ శాస్త్రవేత్తలు రూపొందించారట!




★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక





సంపుటి:5 సంచిక:10 & 11 1-31 జనవరి, 2011

★ ★ ★

# కాలము

లోకంలోనున్నంత వరకు అందరూ కాలానికి లోబడి బతకాల్సిందే. కాలాతీతులు ఎవ్వరూలేరు. కాలాతీతుడు దేవుడేనన్నది ఆస్తికుల నమ్మకం. మనిషి జీవితంలో కాలము చేయు చిత్రాతిచిత్రములకు అంతే ఉండదు. పుట్టినప్పటినుండి మరణించువరకు కాలప్రభావమెంతో ఉంటుంది. కాలము ప్రకృతిలో అనేకమార్పులను మనకు గోచరింపజేస్తుంది. అలాగే మన బ్రతుకుల్లోనూ అనేక సంభవాసంభవాలను ఇతరులకు చూపుతుంది. కాలం మనిషిలో రాబోవు కాలంలో తాను ఎలా ఉంటానోనన్న ఉత్సుకతను రేపుతుంది. అందువల్లే కాబోలు మనిషి భవిష్యత్ కాలాన్ని గురించి ఎరిగేందుకు ఎంతో ఉత్సాహాన్ని చూపుతాడు. దాన్ని ఆసరాగా తీసుకొని కొందరు భవిష్యత్తును చెబుతామంటుంటారు. ఆ మాటలకు ఆకర్షింపబడిన వారందరూ తమ భవిష్యత్తు ఎలా ఉండబోతోందోనన్నది ఎరిగేందుకు అట్టి వారిని ఆశ్రయిస్తుంటారు. ఏదేమైనా కాలమన్నది మనల్ని గొప్ప ప్రభావితుల్ని చేస్తుందనుట సత్యదూరంకాదు. తమ బ్రతుకులను గురించి ఎవరెలా ఆలోచించిన, లేక తాము విన్నది కన్నది ఆచరించినా అది వారి ఇష్టాఇష్టాలపై ఆధారపడి ఉంటుంది. ఇట్టి విధమైన ప్రతి ఆలోచనా అత్యధికులకు నూతన సంవత్సరారంభం నుంచే మొదలౌతుండుట ప్రతి యేటా చూస్తున్నాం.

క్రైస్తవులంగా మనం ఈ విషయంలో దేవునికి కృతజ్ఞతలు చెప్పుకోవాలి. ఎందుకనగా ''కాలమును సమయములను తండ్రి తన స్వాధీనమందుంచుకొనియున్నాడు" అన్న బైబిలు మాట మనకు భరోసా ఇస్తుంది కాబట్టి. అందువల్ల మనమైనా లేక దేవున్ని నమ్మినవారెవరైనా దేవునియందే విశ్వాసముంచాలి. మన జీవితాలను ఆయనకు మాత్రమే అప్పగించాలి. అలా చేయగలిగిన ప్రతి వారూ దైవచిత్తానుసారంగా జీవించుటకిష్టపడతారు. తమ జీవితాల్లో ఆ నడతను ప్రస్ఫుటంగా ఎదుటివారికి అగుపరచగలరు. కాలాలను, సమయాలను తన స్వాధీనమందుంచుకొన్న దేవుడే ప్రతివారిని దర్శిస్తాడన్నది బైబిలు మరో మాట.

**★ ప్రభువు నిన్ను దర్శించిన కాలము నీవు ఎరుగకుంటివి...**

దేవుడు దర్శించుకాలములో జీవితాలను ఆయనకు అంకితమిచ్చిన వారందరిని శాంతి సమాధాన సౌభాగ్యలతో తులతూగించగలరు. అట్టి దేవునిని మనము కలిగియున్నందుకు స్తోత్రము చెల్లిస్తున్నా. ఆయన నామాన్ని, వాక్యాన్ని తెలియని అనేకులకు తెలియజేయు భాగ్యాన్ని మనకిచ్చారు. తండ్రియైన దేవుని ప్రేమను, ఆయన కుమారుడైన క్రీస్తు కృపను, పరిశుద్ధాత్ముని అన్యోన్య సహవాసము మనకు సంపూర్ణాధరణ. మన బ్రతుకులకు అలంకారం.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 81

బైబిల్ — దేవుని మాట × సైన్స్ — శాస్త్రజ్ఞుల మాట



**"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్ధేశము.**

- వై.ఎల్. రవిరాజు

భూమ్మీద జీవం ఆవిర్భవించి నేటికి కొన్ని కోట్ల సంవత్సరాలైందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అలాగే మనిషి పుట్టి అనేక వేల సంవత్సరాలైందని చెబుతున్నారు. క్రైస్తవుల్లో కూడా కొందరు పండితులు మనిషి భూమ్మీద పుట్టి 6 వేల సంవత్సరాలైందని చెప్పుట మనం వింటున్నాం. అది ముమ్మాటికి అబద్ధం. ఆవిర్భవించి ఎన్నివేల సంవత్సరాలైనా మనిషి ప్రయాణం మాత్రం ఆగలేదు. మొదట పుట్టిన ఆదాము, హవ్వలనుండి నేడు పుట్టిన మనిషి వరకు ఒక చోటి నుండి మరోచోటికి ప్రయాణిస్తూనే ఉన్నారు. ఎందుకలా ప్రయాణిస్తున్నారని ఆలోచిస్తే ప్రారంభంలో దేవుడు పలికిన మాటకు నెరవేర్పే అది. ఆనాటినుండి నేటికీ మనిషి సాగిస్తున్న ప్రయాణం ఆగుట లేదు. ఆగదుకూడా. 'మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించండి' అన్న దేవుడు మాటకు నెరవేర్పే ఈ ప్రయాణం. ఇందునుబట్టి దేవుని మాట ఎంతైనా నమ్మదగినది, నిత్యమైనదనుట నిర్వివాదం. దేవుడు పలికిన మాటలో ఎంత అద్భుతం దాగివుందో ఓసారి చూద్దాం.

నేడు గొప్ప దేశాలుగా కీర్తించబడుతున్న వాటిని చూచి అనేకులు మురిసిపోతుండుట మనకు తెలిసిందే. ఆ దేశాలు అభివృద్ధి పథంలో నడుచుట చూచి మరికొన్ని దేశాలు ఓర్వలేకుండుటా వింటున్నాం. కాని ఆయా దేశాలు కొన్ని వేల సంవత్సరాల క్రితం మరుగున పడినవే సుమా! మనిషి సాగించిన ప్రయాణంలో కనుగొన్న దేశాలని మన పాఠ్యంశాల్లో చదువుకున్నాం. దేవుని మాట ప్రకారం మనిషి ప్రయాణించకపోతే ఆ దేశాలు కనుగొనబడేవా? లేదనే చెప్పాలి. ప్రయాణిస్తున్నందువల్లే నేడు అనేక దేశాలు వెలుగుచూచాయి. కాదనగలవారెవరు? అంతేకాకుండా మనిషి వేస్తున్న ప్రతీ అడుగులో ఎన్నో క్రొత్త సంగతులను లోకానికి చెపుతున్నాడు. మనుష్యావిర్భావం నుండి నేటి వరకు ప్రయాణం సాగిస్తూనే ఉన్నాడు. ఏనాటికీ ఆపడు కూడా. ఎందుకంటే అది దైవచిత్తం.

చూచారుగా! దేవుని మాట మనుష్యుల్లో ఎలా నెరవేరుతుందో. మనిషిలో కదలికలు లేనిచో వారిని శవంగా పరిగణిస్తారు. అందుకే పుట్టిన శిశువు విషయంలో కూడా కదలికల ద్వారానే జీవం ఉందో లేదోనని ధృవీకరిస్తున్నారు. ఇందును బట్టి కదలికలు ఉంటేనే జీవం ఉందని అర్థం. ఈ విశ్వంలో ప్రతిదానికి కదలికలు ఉన్నాయని మనకు తెలుసు. కదలికలు లేకపోతే జీవం లేనట్లేనని గ్రహించాలి. మనకు నివాసయోగ్యమైన భూమి నుండి మన కాళ్లక్రింద ఉన్న ఇసుక రేణువు వరకు జీవిం కలిగి ఉన్నాయని గమనించాలి. దేవుని మాటవల్ల ఏర్పడ్డ అవే మనకెంతో ఉపకరిస్తున్నాయి. మరి మనిషి కదలికలు? ఈ లోక విజ్ఞానం వైపా? లేకా దేవుని జ్ఞానం వైపా? మనిషి విజ్ఞానానికి కారణం ఈ సృష్టే. విజ్ఞానాన్ని సముపార్జించుకుంటున్న మనిషి సృష్టిని సృజించిన దేవుని జ్ఞానాన్ని, ఆయన ప్రేమను కనుగొనలేకుండుట ఎంతో బాధాకరం. మనిషి విజ్ఞానాన్నే గొప్పదిగా చూస్తున్నాడే గాని సమస్త సృష్టిని సృజించిన దేవుని జ్ఞానాన్ని కనుగొనుటకు ప్రయాణం చేయలేకపోతున్నాడు. చివరకు దేవునికే దూరమైపోతున్నాడు. ఇది సమంజసమా? పుట్టి సంవత్సరమైన బిడ్డ బుడిబుడి అడుగులు వేస్తూ నడుస్తుంటే తల్లిదండ్రులు చూచి ఎంత ఆనంద పడుతుంటారో చూస్తున్నాం. ఇంకా పూర్తిగా నడవకుండానే ఆ బిడ్డ పాదాలకు చెప్పులు, షూలు ఇలా ఎన్నో రకాల వస్తుసముదాయాన్ని సమకూర్చుతుంటారు. ఆ బిడ్డ ఎదుగుతున్నకొలది సైకిల్, బైక్, కారు ఇలా అనేక సౌకార్యలను ఎంతో ఇష్టంగా బిడ్డకు బహూకరిస్తుంటారు. ఆ తల్లిదండ్రులను ఆ బిడ్డ కొంతకాలానికి పట్టించుకోకపోతే ఎంత వేదన చెందుతారో మాటల్లో చెప్పలేనిది. ఈ భూమ్మీద ఒకరో, ఇద్దరో బిడ్డలు కలిగియున్న తల్లిదండ్రులే ఇంత వేదనకు గురియైతే.. అనేకమంది చూపిస్తున్న అవిధేయతకు దేవాది దేవుడు ఇంకెంత బాధపడతారో ఓసారి ఆలోచించండి. ఆ బాధను ఉహించగలమా? ఉహించే సామర్థ్యం మన మెదడుకు లేదు. ఆ బాధ వర్ణించలేము. దేవుడు తన మార్గంలో నడుస్తున్న బిడ్డలను చూచి ఎంత సంతోషపడతాడో, తన మార్గానికి వ్యతిరేకంగా నడుస్తున్నవారిని చూచి అంతకుమించి వేదన చెందుతారు. ఆ వేదనను తెలియజేయుటకే 2 వేల సంవత్సరాల క్రితం యేసుక్రీస్తు భూమ్మీదకు వచ్చారు. ఆయన ప్రయాణం దేవునిలో సాగించారు. ఆయన చూపిన మార్గం వలన ఆయన్ను శకపురుషునిగా లోకం గుర్తించింది. మనం పూజార్హునిగా పూజిస్తున్నాం. ఆయన దేవునిలో బలంగా ప్రయాణించింది కొంతకాలమే. తద్వారా ప్రపంచాన్ని శాసించే హక్కు యేసుక్రీస్తుకు దేవునివలన సంక్రమించిందని మనం ఘనంగా ప్రకటిస్తున్నాం. అందువల్ల ఆయన అడుగుజాడల్లో నడిచే వారికీ ఆ ఘనత సంప్రాప్తమగుట వివేచించు వారికి ఆశ్చర్యం కల్గించకమానదు. నేడు క్రీస్తు శకం క్రీస్తు పూర్వం అని చరిత్రను రెండుగా విభజించి చదువుకుంటున్నామంటే దానికి్కారణం మన ప్రభువైన యేసుక్రీస్తు దేవుని మార్గంలో నిస్వార్థంగా నడచుటే. ఆయనకే కాకుండా దేవుని మార్గంలో నడిచే ప్రతివారికి గుర్తింపు రావటం ఖాయం. అది దేవుని నుండి పొందే ఆశీర్వాదం కూడా.

నీ జీవితమే బాగోలేనప్పుడు, నీకో సాక్ష్యం లేనప్పుడు, నీ కుటుంబం దేవునిలో ఫలించనప్పుడు నీ రాతలైనా.. బోధలైనా... మరేదైనా లోకాన ఫలించవు.

కుటుంబము సాక్ష్యము, వ్యక్తిగత సాక్ష్యము లేనివారు అసలు క్రైస్తవులే కారు! ఇక అధ్యక్ష ఉపాధ్యక్షులు.. సంఘనాయకులెట్లవగలరు?! -వైకెయార్

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

**CHRISTAVANAADU ON LINE A/C** Current Account No. : **13 96 111 00 00 00 52**
**Andhra Bank,** Adarsh Nagar Branch, Visakha-530 040.

గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్, డిజైనింగ్ : వై.ఎల్. రవిరాజు

సం॥ చందా రూ. **200**/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. చందాలు ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకోండి. వెంటనే ఈ దిగువ నంబర్లకు సంప్రదించండి. మీరలా చేయుట వల్ల మొసగాళ్లను అరికట్టవచ్చు. -ఎడిటర్.
ఫోన్స్ : 9490266640, 9346960601.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు — యేసు, క్రీస్తా?

ఒకసారి ఒక దగ్గర యేసుక్రీస్తు బోధ చేస్తున్నారు. రకరకాల జనం గుమిగూడారు. అప్పటి వరకు యూదులు చేస్తున్న కొన్ని ఆచారాలను ఖండించారు. వింటున్న వాళ్లలో కొందరికి విస్మయం కలిగింది. మనవాళ్ళు చంపాలని ప్రయత్నిస్తున్నది ఈ యేసునేకదా? ఇంత బహిరంగంగా యూదాచారాలను విమర్శిస్తున్నా - ఆయన్ని ఒక్కమాట కూడా తప్పుపట్టడం లేదేంటి? మన మతాధికారులు ఈయన్ని క్రీస్తు అని అంగీకరిస్తున్నారో ఏంటో? కాని క్రీస్తు ఎక్కడి నుంచి వస్తాడో, ఎలా వస్తాడో ఎవరికీ తెలియదుగదా. మరి ఈ యేసు వచ్చింది ఎక్కడి నుండో మనందరికి తెలుసుగదా? ఇతని కుటుంబం మన మధ్యలోనే వున్నారు గదా?

వాళ్ల గుసగుసలు రుసరుసలు యేసుకు తెలిసిపోయాయి. బిగ్గరగా అన్నాడు. "ఔను, నేనెవరినో మీకు తెలుసు. తెలియంది మాత్రం, నేను స్వతహాగా రాలేదని, నన్ను దేవుడు పంపించాడని. ఆయన దగ్గర నుండి వచ్చాడు గనుక నాకు తెలుసు. దాని అర్థం:అసలైన దేవునిని వదిలేసి, మీ పితరులు ఏర్పాటు చేసిన ఆచార వ్యవహారాలను పట్టుకువ్రేలాడుతున్న మీకు, నేను ఈ లోకానికి ఎందుకు వచ్చానో, ఎలా వచ్చానో, నేను ఏసును మాత్రమే కాదు, క్రీస్తును అని తెలియదు.

ఇది బైబిలులోని కొత్త నిబంధన అనే విభాగంలో యోహాను అనే మహానుభావుడు వ్రాసిన "సువార్త" అనే భాగంలో ఉంది. యేసు వేరు, క్రీస్తు వేరునా? ఏ ఆచారములను ఆయన విమర్శించాడు? ఎందుకు ఆనాటి మతాధికారులు ఆయన్ని చివరకు సిలువ వేసి మరీ చంపేశారు. ఆయన మళ్లీ ఎలా బ్రతికాడు?

ఈ వివరాలన్నీ కూలంకషంగా ఉన్న కొత్త నిబంధన గ్రంథాన్ని చదవండి. ఒకపోస్టుకార్డు మీద వ్రాస్తే ఉచితంగా పొందవచ్చు. అప్పుడు ప్రపంచంలో ఎక్కువ మంది ఆయన్ని దేవుడుగా ఎందుకు కొలుస్తున్నారో తెలుస్తుంది. తెలుసుకోవడంలో తప్పలేదుగా

**నిరీక్షణ**

*ఇదీ అడ్రసు*
*పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,*
*విశాఖపట్నం-13.*

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

**లోకోక్తులు :**
✻ విచక్షణాయుతంగా ప్రసంగించే వాడికన్నా గొప్ప వక్త లేడు. - ఫ్రాన్సిస్ బేకన్
✻ పొదుపు చేయని వ్యక్తి చాలా మంది ముందు లోకువ కావాల్సివస్తుంది. అతనికి జీవితంలో కష్టాలు తప్పవు. - కన్‌ఫ్యూషియస్

## బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు - జవాబులు

-వైకెయార్

★ అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయించుటే దేవుని చిత్తం.

చదవండి! బలపడండి!! అనేకులతో చర్చించండి!!! మా కోసం ప్రార్థన చేయండి!!!!


ఈ శీర్షిక ఇప్పటికే పాఠకులనెంతో బలపరచిందని తెలిసింది. అవును! బైబిలును గూర్చి క్రైస్తవేతరుల్లోనే గాక క్రైస్తవుల్లో కూడా అనేక ప్రశ్నలు ఉత్పన్నమౌతున్నాయి. వాటికి 'క్రైస్తవనాడు' ద్వారా ఇస్తున్న జవాబులు సేవకులను కూడా బలపరుస్తుయనీ తెలుస్తోంది. అయితే మీకో విన్నపం... మీరు తెలుసుకున్న జవాబులను మీకు వీలున్నంత మట్టుకు అందరితోను పంచుకోండి. అందువల్ల మరెందరో ఆయా జవాబులను ఎరిగేందుకు అవకాశముంటుంది. తద్వారా విమర్శనా దృష్టితో బైబిలును గూర్చి అజ్ఞానముగా మాట్లాడువారికి సమాధానం చెప్పుటయేగాక మనలోనూ అనేకులు 'వాక్యం'లో బలపడగలరు.

<u>**గమనిక :**</u> ఈ మధ్యే 'బైబిలు బాగోతం' అన్న పుస్తకాన్ని ఓ సహోదరుడు తెచ్చి యిచ్చారు. అందు ఆ రచయిత అనేక ప్రశ్నలను లేవనెత్తి విమర్శించారు. వాటికి సమాధానాలు త్వరలో వరుసగా ఇస్తాం. మేము స్పందించి జవాబులిచ్చుటకు ఓ బలమైన కారణముంది. అదేదనగా ఆ పుస్తక రచయితైన కోనా వీరబ్రహ్మం ఆయా బైబిలు కాలేజీలు పేర్లతో సహా తాను చదివిన బైబిలు డిగ్రీలను, సంవత్సరాలను కూడా 'బైబిలు బాగోతం' పుస్తకంలో ప్రచురించారు. ఆ వివరాలతోబాటు ఆయన లేవనెత్తిన ప్రశ్నలు, వాటికి జవాబులు త్వరలో.... వాక్యాసక్తులైన వారికోసం!

'క్రైస్తవనాడు' వ్రాసిన ఉత్తరానికి 'బైబిలు బాగోతం' పుస్తక రచయిత 'కోన వీరబ్రహ్మం' స్పందించారు. 'క్రైస్తవనాడు' జవాబులపై ప్రత్యుత్తరమివ్వటానికి అవకాశమివ్వమన్నారు. తప్పనిసరిగా వారికా అవకాశం 'క్రైస్తవనాడు' ఇస్తుందని సంతోషంతో తెలియజేస్తున్నాం.

## 'యేసుక్రీస్తు ఫోటో'

### ఇంట్లో ఉండొచ్చా? ఉండకూడదా?



వాక్యము దేవుడు అని ఘంటాపథంగా చెబుతున్న 'క్రైస్తవనాడు' పేపర్లో యేసుక్రీస్తు ఫోటో ఎందుకు వేస్తున్నారు? ఈ ప్రశ్న ఎస్ఎమ్మెస్‌గానూ మాకొచ్చింది. ఇదే అనుమానం ఏనాటినుంచో అనేక క్రైస్తవుల్లోనూ నానుతుంది. అది కూడా మా దృష్టికి ఎప్పుడో వచ్చింది. తగిన సమయమందు వివరించాలని మేం భావించాం. ఆ సమయం ఆసన్నమైంది. ఈ విషయంలో ఉన్న సందేహాలను పటాపంచలు గావిస్తూ వైకెయార్ వివరణ లేఖనానుసారంగా.... త్వరలో!



- సంఘాల్లో స్త్రీలు మౌనంగా ఉండాల్సిందేనా?
- వాయిద్యాలు వాయించరాదా?
- క్రీస్తు సంఘం తప్ప అన్ని సంఘాలు నరకానికి పోవాల్సిందేనా?
- పాస్టర్లు ప్రార్థిస్తేనే రోగాలు నయం అవుతాయా?
- లైవ్ ప్రోగ్రాంల ద్వారా విశ్వాసులకు ఒరిగేదేంటి?
- తదితర అనేక ప్రశ్నలపై లేఖనానుసార జవాబులు త్వరలో..

చదవండి! లేఖనాల్లో బలపడండి!! అందరికీ తెలియజేయండి !!!

**లోకోక్తి :** ✻ తొందరపడి వాగ్దానము చేసే వాళ్లు దాన్ని త్వరగానే మరచిపోతారు. - *అబ్రహాం లింకన్*

## మంచి మనుగడకు మార్గము



బ్రదర్ ఎస్.ఆర్. తిరుగుళ్ల
చీపురుపల్లి

| క్రీస్తునందలి మానవుడు | క్రీస్తుకు వెలుపటి మానవుడు |
|---|---|
| 1. పాపక్షమాపణతో పవిత్రునిగా చేయబడును. అపో.కా. 2:38, 1యోహాను 1:7 | 1. సత్యమును అడ్డగించు దుర్నీతిపై దేవునికోపము బయలు పడుచున్నది. యోహాను 3:19 ; రోమా 1:18 |
| 2. ఆత్మ సంబంధమైన దేవుని ప్రతి ఆశీర్వాదము అనుగ్రహిచబడును. ఎఫెసీ 1:3 | 2. దేవుని ఆత్మీయాశీర్వాదమునకు దూరమగును. ఎఫెసీ 1:3 |
| 3. ఏ శిక్షావిధియు లేక దేవునితో సమాధానము కలిగి యుండును. రోమా 5:1, 8:1 | 3. ఇహస్నేహవాంఛతో దేవునికి శత్రువగును. యాకోబు 4:4 |
| 4. ప్రార్థించుటకు హక్కుదారుడు. 1పేతురు 3:12, 1యోహాను 5:14,15 | 4. ప్రార్థించుటర్హతయే లేనివాడు. సామెతలు 28:9 ; యోహాను 9:31 |
| 5. సత్యము గ్రహించువాడు. యోహాను 8:31,32 | 5. సత్యసంబంధికాక దుర్నీతి యందలి అభిలాషతో మోసగించు శక్తి గలవాడు. 2 థెస్స 2:10 ; యోహాను 18:38 |
| 6. సత్యము, దీర్ఘశాంతము మున్నగునవి గలవాడు. యాకోబు 1:25, గలతీ 5:22 | 6. అల్పకాల పాపభోగమునమభవించువాడు. హెబ్రీ 11:25 ; 1 యోహాను 2:17 |
| 7. శ్రమలలో ఆదరణ పొందును. రోమా 8:18,28; 2కొరింథీ 1:3,4 | 7. శ్రమలన్నియు తానే భరించవలె. 2 పేతురు 3:12 ; సామెతలు 1:22-31 |
| 8. మరణానికి సంసిద్ధుడు ఫిలిప్పీ 1:21-24 ; 2 తిమోతి 4:6-8 | 8. చావుకు సిద్దపడి యుండలేదు. లూకా 12:19,20 ; కీర్తనలు 23:4 |
| 9. పరలోక నిత్యజీవం వాగ్దానం చేయబడినది. 1 యోహాను 2:25 ; రోమా 6:22 | 9. వీనికి మరణశిక్ష ప్రాప్తించును. మత్తయి 25:46 ; 2 థెస్స 1:19 |

బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com

## ఓ సువార్తికుని జ్ఞాపకం.. ఎఎంజి!



సువార్తికులు డా. ఎస్. జాన్ డేవిడ్ గారు
17-10-1926  09-01-2005

ఓ సువార్తికుని జ్ఞాపిక.... ఎఎంజి ఇండియా ఇంటర్నేషనల్. ఆయన నిద్రించి అప్పుడే ఆరేండ్లు గడిచాయి! ఆయన స్థాపించిన ఎఎంజి సంస్థను ఎరుగని క్రైస్తవులుండుట బహు అరుదు. ఎఎంజి లక్షలాది మందిని పత్యక్ష పరోక్షంగా ఆదరించుటన్నది సువార్తికునిగా డా. ఎస్. జాన్‌డేవిడ్ గార్కి ప్రభువిచ్చిన మహిమే!! సువార్తికులు డా.ఎస్. జాన్‌డేవిడ్ గారి దర్శనాన్ని ఎఎంజి ప్రస్తుత నాయకులు సుసంపన్నం చేస్తున్నారన్న వార్త అక్కరతలు గల వారికెంతో ఆదరణ. సువార్తికులు డా. ఎస్. జాన్ డేవిడ్ గారు ఓ మాదిరి ఉంచారు. దాన్ననుసరించడమే ప్రస్తుత నాయకులపని. అదెంత సులువో!! - విశ్వాసులు (విశాఖ, గుంటూరు)


రండి ! ప్రార్థించండి !! ఆశీర్వాదం పొందండి !!!

నీ దేవుడైన యెహోవా నీ మధ్య ఉన్నాడు, ఆయన శక్తిమంతుడు, ఆయన మిమ్ములను రక్షించును. జెఫన్యా 3:17

క్రైస్ట్స్ కేర్ & క్యూర్ మినిస్ట్రీస్ వారు నిర్వహించు

# సువార్త స్వస్థత మహోత్సవములు

23, 24, 25 జనవరి 2011 (ఆది, సోమ, మంగళవారములలో)

CCCM కేంపస్, లక్ష్మీపురం, మజ్జివలస, భీమిలి మం., విశాఖ జిల్లా.



ప్రతీరోజు సా॥ 6 గంటలకు

క్వయిర్
మౌంట్ జియోన్ ఫెలోషిప్
మరియు స్థానిక సంఘములు

ప్రత్యేక గాయకులు
జె. ఆశీర్వాదం
& టీమ్ (తూ.గో.జిల్లా)



రెవ. తిమ్ బౌమెన్ & టీమ్
అంతర్జాతీయ ప్రసంగీకులు

రోగుల కొరకు ప్రత్యేక ప్రార్థన చేయబడును

వివరములకు : 9248806181, 08933-201086

పాస్టర్ ఎం. మోహన్‌రావు
డైరెక్టర్ - సి.సి.సి.యం., విశాఖపట్నం



తేదీలు మారినవి గమనించండి!

# కెరుగ్మా [సువార్త ప్రకటన] మహోత్సవాలు

KERUGMA festivals

27, 28 January 2011

27,28 జనవరి 2011 (గురు, శుక్ర వారాలు)

జీవజలములు రేడియో పరిచర్య ఆధ్వర్యంలో, వైజాగ్ సుబ్బలక్ష్మి కళ్యాణ మండపం గ్రౌండ్‌లో జరుపబడును.



నూతన సంవత్సర శుభాకాంక్షలతో

విశాఖలో అతి తక్కువ ధరలకే ఇండ్ల స్థలాలు

# ద్వారకా టౌన్ షిప్ (ప్రై) లిమిటెడ్

బ్రాంచ్ ఆఫీసు : డోర్ నెం. 7-15-20 (2), 38 బస్‌స్టాప్ దగ్గర, పాత గాజువాక, విశాఖ -26

## యశోధనగర్

అచ్యుతాపురం, విశాఖపట్నం

100 చ॥గ॥ ప్లాట్ కేవలం 1 లక్షా 25 వేలు
ప్లాట్ బుకింగ్ : రూ. 10 వేలకే!
స్పాట్ రిజిస్ట్రేషన్ : రూ. 65 వేలకే!!!
వాయిదా రూ. 5 వేలే!!!
(10 వాయిదాలు అనగా 50 వేలు)

**సదుపాయాలు**

1) ఒక అడుగు ఎత్తులో గ్రావెల్ రోడ్డు.
2) ఇరువైపుల కాలువల నిర్మాణం.
3) 40 ఎమ్ఎమ్ పిక్కతో రోడ్లు నిర్మాణం.
4) పార్క్ అభివృద్ధి.
5) పచ్చదనం కోసం రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటుట.

**ప్రత్యేకతలు**

- 2 కి॥మీ॥ దూరంలో 65 వేల మందికి ఉపాధి కల్పించనున్న "బ్రాన్‌డిక్స్ ఇండియా ఎపెరెల్ సిటీ" ప్రాజెక్ట్ 1000 ఎకరాలలో.
- 4 కి॥మీ॥ దూరంలో 3500 ఎకరాలలో "బాబా అటమిక్ రీసెర్చ్ సెంటర్" (BARC).
- 3 కి॥మీ॥ దూరంలో హెచ్.పి.సి.ఎల్. ఎక్స్‌పెన్‌సెన్స్ టెర్మినల్ 10,000 కోట్ల పెట్టుబడితో....
- 6 కి॥మీ॥ దూరంలో రాంబిల్లి బీచ్ మరియు కోస్టల్ కారిడార్.
- ప్రపోసడ్ 200 అడుగుల నేవల్ బేస్ రోడ్డుకు అతి చేరువలో.
- 100 ఎకరాలలో పిల్‌కింగ్‌టన్ గ్లాస్ కంపెనీ.
- యూనిపార్ట్, క్వాంట్రా, సతరన్ ఆన్‌లైన్ బయోటెక్, కాన్ఫ్‌డెంటిల్ పెట్రోలియమ్ ఫెర్రో ఎల్లాయిస్, మొదలగు కంపెనీలు స్థాపించబడినవి మరియు వందల కంపెనీలు నిర్మితమగుచున్నవి. వీటి ద్వారా 4 లక్షలమందికి ఉపాధి కల్పించు APSEZ కు అతి చేరువలో ఉంది యశోధనగర్.

నూతన సంవత్సర సందర్భంగా క్రైస్తవులకు ప్రత్యేకం! ప్రతీ ప్లాట్‌పై 10 వేలు తగ్గింపు

## శాతవాహన నగర్

D.T.C.P. అప్రూవల్ లే - అవుట్ ప్లాట్స్‌లో 1 చ॥గ॥ కేవలం 2,200లు మాత్రమే!

PL - 46/2008, PL-47/ 2008 PL- 7/2009

ప్లాట్ బుకింగ్ 10 వేలకే! | అగ్రిమెంట్ : లక్ష రూపాయలే!! | బ్యాలన్స్ : రిజిస్ట్రేషన్ సమయంలో

సంప్రదించండి : 9493417868, 9948810378, 9395161884


# నిత్యనివాసం



సహోదరి వివేకవతి. జో
విజయనగరం

పరలోకమే - నా పౌరసత్వమున్నదేశము - పవిత్రులుండునదె -
నా నిత్య నివాసము.
పరముజీవమునిచ్చు - పరమానందమొసగుదేశం -
నా నిత్య నివాసము.
పసిడి సౌధాల - ప్రదీప్తకాంతులున్నదేశం - నా నిత్య నివాసము.
పరిశుద్ధులైన వారుండుదేశం - క్రీస్తుతో కూడ నిత్య రాజ్యమ్ము
సేతురచట అదె - నా నిత్య నివాసము.
పరిశుద్ధ పట్టణం - నా దేశం - నూతన యెరుషలేం - నా నిత్య నివాసము
పట్టణ పునాదులు - పండ్రెండు ముత్యములతో కట్టబడిన నా దేశము - నా నిత్య నివాసము
ప్రభావము - ఘనత - మహిమ - నిత్యము - గొఱ్ఱెపిల్ల క్రీస్తుకే నంచు పొగడబడుచున్న దేశము -
నా నిత్యనివాసము
ఫలములున్నదేశం - అవి నిత్యజీవఫలములు - నిత్యముండునదె - నా నిత్యనివాసము
పరలోకమందున్న నా దేవుని మహిమ గలది నా దేశం - ధగ ధగ మెరియు రత్నములుండునదె
- నా నిత్యనివాసము
ప్రకాశించుటకు -సూర్యుడు చంద్రుడుండని దేశం గొఱ్ఱెపిల్ల దీపకాంతి నిత్యముండునచట అదె
- నా నిత్య నివాసము
ప్రభువులకు ప్రభువు - రాజులకు రాజు - సత్యవంతుడున్నదేశం - నా నిత్య నివాసము
ప్రభువే - ప్రకాశించుదేశం - యుగయుగములు - నిత్యముండునది నా దేశం
- నా నిత్య నివాసం.

యేసుక్రీస్తు నిజదేవుడు అని సర్వమానవాళి ఎప్పుడు అంగీకరిస్తారో.. ఎప్పుడు నోటితో ఒప్పుకుంటారో.. ఆ దినమున ప్రతి మానవునికి సర్వరక్షణ కలుగుతుంది.

క్రి2011 నూతన సంవత్సర శుభాకాంక్షలు



పాస్టర్ వి.ఎస్.ఎస్. లాజరస్ (శివ)
సియోను మందిరం, హెచ్.బి. కోలని, విశాఖపట్నం.

క్రీస్తు మహిమ, ఐశ్వర్యములతో నిండుగా తులతూగాలని ఆకాంక్షిస్తూ సర్వమానవాళికి 2011 నూతన సంవత్సర శుభాకాంక్షలు



బ్రదర్ వై.రామ్మోహనరావు
ఎం.వి.పి., విశాఖ

## సురేష్ బాబు జ్ఞాపకార్థ కూడిక వేదికగా స్థాపించబడిన

# శ్రీ కరుణా సురేష్ మెమోరియల్ బ్లడ్ డోనర్స్ క్లబ్







<u>జనవరి 6, విశాఖపట్నం</u> : బ్రదర్ జె. ఎస్.ఎస్.నారాయణ, సిస్టర్ కృపారత్నాల కుమారులు సురేష్‌బాబు ప్రభువు పిలుపునందుకొని గతేడాది నిద్రించారు. ఈ సంవత్సరం జ్ఞాపకార్థ కూడికను జరిపారు. సురేష్ బాబు బ్లడ్ క్యాన్సర్ వల్ల నిద్రించారు. తాను ఆసుపత్రిలో పడకపై వుండికూడా తన స్నేహితులను ప్రేరేపించి అక్కడ అక్కరగలవారికి రక్తదానం చేయించిన సన్నివేశం తమని ఆలోచింపజేసిందని బ్రదర్ నారాయణ దంపతులు చెప్పారు. దాని వల్ల స్ఫూర్తి పొంది తమ కుమారుని పేరున శ్రీ కరుణా సురేష్ మెమోరియల్ బ్లడ్ డోనర్స్ క్లబ్‌ను స్థాపించామన్నారు. రక్తదానం చేయాలనుకున్నవారు తమను సంప్రదించవచ్చని వారు తెలిపారు.

**జె.ఎస్.ఎస్. నారాయణ 38-39-5, బాపూజీ నగర్, 104 ఏరియా, విశాఖపట్నం - 7**
**ఫోన్ : 9246937448**



# మానవ జ్ఞానానికి అందని దేవుని సృష్టి!

**మత్తయి 6:8 : మీరు మీ తండ్రిని (దేవున్ని) అడుగక మునుపే మీకు అక్కరగా ఉన్నవేవో ఆయనకు తెలియును.**

(గత సంచిక తరువాయి...)

దేవుడు మనల్ని ప్రేమించి మనం అడగకమునుపే ప్రతీది మనకు ఇస్తున్నారని పై వాక్యము ద్వారా తెలుసుకోగలము.

మీకు ఎంతో ఆశ్చర్యం కలిగించే ఒక సంగతి చెబుతాను – ప్రపంచంలో మనుషులందరికి 6 నెలల పాటు సరపడేంత ఆక్సిజన్ (ప్రాణవాయువు) ఉత్పత్తి చేయాలంటే సుమారు 19 లక్షల కోట్ల రూపాయలు ఖర్చవుతుందని అంచనావేశారు. మనం నిత్యం పీల్చుకునే ఆక్సిజన్ కొరకు 6 నెలలకే ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడితే మనం జీవితాంతం బ్రతకాలంటే ఎంత ఖర్చు పెట్టారో మన ఊహకందని విషయం. కాని దేవుడు మనదగ్గర నుండి ఒక్కపైసా కూడా ఆశించకుండా మనం అడగకమునుపే చెట్లద్వారా ఆక్సిజన్‌ను సమస్త మానవాళికి ఉచితంగానే ఇస్తున్నారంటే దేవుడు మనల్ని ఎంతగా ప్రేమిస్తున్నారో అర్థంచేసుకోవాలి. గంటకు 240 కి.మీ. వేగంతో ప్రయానించే విమానాన్ని, 5 కిలోల బరువున్న పక్షి ఢీకొంటేనే విమానం తునాతునకలైపోతుంది. కాని ఎంతో పెద్ద గ్రహమైన భూమి సూర్యుని చుట్టూ తిరిగే కక్ష్యలో గల దూరాన్ని గంటకు అనేక వేల కి.మీ. వేగంతో 365రోజులలో 1 సెకను కూడా తేడా లేకుండా తిరుగుతుంది.


భూమి వేల కి.మీ. వేగంతో తిరుగుతున్నా మనకు ఏమీ తెలియట్లేదు.ఏమీ జరుగకుండా అంత ఖచ్చితంగా భూమిని త్రిప్పుతున్న కనిపించని ఆ మహాశక్తి ఎవరని ఎప్పుడైనా ఆలోచించారా? ఒక్క భూమినే కాదు సూర్య, చంద్ర, నక్షత్ర మండలాలతో సమస్త విశ్వాన్ని పరిభ్రమింపజేస్తూ, భూ వాతావరణమును మానవ నివాసయోగ్యమైదిగా ఉండేటట్లు నియంత్రిస్తూ, నిన్ను నన్నూ కంటికి రెప్పలా కాపాడుకుంటున్న ఆ మహాశక్తే దేవాది దేవుడు. అందును బట్టి దేవునికి స్తోత్రాలు చెల్లిద్దాం.

దేవుని జ్ఞానంచేత, ఆయన నోటనుండి వచ్చే ప్రతీమాటవలన ఈ ప్రకృతిలో అణువణువు పుట్టిందని నిశ్శందేహంగా చెప్పవచ్చు. మరి అంత గొప్పవైన దేవుని మాటల సమ్మేళనమే ఈ రోజు క్రైస్తవుల చేతిలో ఉన్న "బైబిల్" అన్నది ఎందరికి తెలుసు? దేవుడు మనకు తెలియపరచాలి అనుకున్న తన మనసులోని మాటలను బైబిల్లో పొందుపరచారు. బైబిల్ ఎంత గొప్పదంటే భూత, వర్తమాన, భవిష్యత్తు కాలాలకు సరిపడే మహాజ్ఞానాన్ని తెలియజేసేటంతటిది. దేవుడు బైబిల్లో వాటిని లిఖింపజేసి, భద్రపరచి మనకిచ్చారు. జాన్‌గూటన్ బర్గ్ అనే శాస్త్రవేత్త అచ్చుయంత్రాన్ని, చైనా దేశస్తులు పేపరును కనిపెట్టిన తరువాత, తొలిసారిగా ముద్రించబడిన పుస్తకమే "బైబిల్". అంతే కాకుండా ప్రపంచంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఒకే ఒక పుస్తకం "బైబిల్" అని చెప్పుట ఎంతమాత్రము అతిశయోక్తికాదు. ఈ రోజు ఎంతో మంది గొప్పవాళ్ళకు, మహాత్ములకు బైబిల్ ఆదర్శంగా నిలిచింది. సైన్స్ అనేది లేనప్పుడే కొన్ని వేల సంవత్సరాల క్రితమే ప్రపంచ శాస్త్రవేత్తలకు, మేధావులకు అందని ఎన్నో ప్రకృతి ధర్మాలను, విశ్వరహస్యాలను, సృష్టి నియమాలను గురించి ప్రభోదించింది బైబిల్. అట్టి వాస్తవాలకు ఒకదానిని మాత్రమే మీముందుంచుతున్నాము.

నికోలస్ కోపర్నికస్ అన్న శాస్త్రవేత్త భూమి కదులుతుందని చెప్పాడు.అంతవరకు కదలదు అనుకునే వారు. భూమి అలా కదులుతూ సూర్యుని చుట్టూ తిరగడం వల్లనే కాలములు లెక్కించగలుగు తున్నాము. భూమి తిరుగుతుందని బైబిల్ ఎప్పుడు చెప్పిందో చూస్తే – క్రీస్తుకు పూర్వమే వ్రాయబడినట్లు చెప్పబడుతున్న యోబు గ్రంథం 9:6 లో గల మాటను చదవండి. **భూమిని దాని స్థలములో నుండి కదిలించువాడను నేనే.** అనగా భూమి కదులుతుందనే కదా. అలాగే క్రీ.పూ. వ్రాయబడిన బైబిల్లో గల కీర్తనల గ్రంథం 74:17లో భూమి సూర్యుని చుట్టూ తిరగటం వలనే కాలములు మారుతున్నాయి అని చదువగలం. ఇలా ఎన్నో పరిశోధనల గురించి వాటికన్నా ముందే ఎన్నో సంవత్సరాల క్రితమే బైబిల్‌లో గల లేఖనాలు ఆశ్చర్యం కల్గించకమానవు. అంటే బైబిల్ ఎంత గొప్ప గ్రంథమో ఆలోచించండి.

అంతే కాకుండా ఈ రోజు మానవ ఆకార నిర్మాణం కూడా అద్భుతం అని ప్రపంచం అంటుంది. మరి దీని వెనుక ఎవరు ఉన్నారు అన్న పరమార్థాన్ని బైబిల్ నందే చదివి గ్రహిద్దాం.

(వచ్చే సంచికలో...)



బ్రదర్ ఎ.ప్రేమ్ కుమార్, శివలక్ష్మి, స్వర్ణరాజ్‌పాల్





## సేవన్నది ఒకప్పుడేనా..? ఇప్పుడు లేదా...?!

కొండల్లోను, కోనల్లోను, అడవుల్లోను, గ్రామాల్లోను, రవాణా సదుపాయల్లేని ప్రాంతాల్లోను క్రీస్తునెరుగని వారికి 'సువార్త' చెప్పి... సహకరించేది మీ జీవితాల్లో ఒకప్పటిదేనా? లేక ఇప్పుడూ ఉందా?

అప్పుడు ఇప్పుడు ఎప్పుడూ ఉండాలి. జీవితాంతం వరకు మన బ్రతుకుల్లో అట్టి పరిచర్య కన్పడాలి. అలా ఉన్నవారే క్రీస్తు పరిచారకులు. అప్పటి సేవనుబట్టి దేవుడిచ్చిన దాంతో ఇప్పుడు విలాసాలు వెలగబెట్టువారు దేవుని ఆశను అడియాశగా మార్చినవారే. ఇది అనేకమంది లేఖనపండితుల మాట! చెవినబెట్టి ఆచరించండి. మరింత దీవెనకు పాత్రులవండి. దేవుడిచ్చిన దాంతో సేవ చేయక దోచుకున్నవారు, దాచుకున్నవారు లోకంలో సాక్ష్యం పోగొట్టుకొని నశించుట చూచాం. కాబట్టి దైవచిత్తానికి వ్యతిరేకులై దైవోగ్రతకు పాత్రులవకండి. జాగ్రత్త సుమా.

## క్రైస్తవనాడును గూర్చి ఓ సహోదరుని అభిప్రాయం

గౌరవనీయులైన ఎడిటర్ గారికి వందనములతో వ్రాయునది, క్రైస్తవనాడు పత్రిక చాలా బాగుంది. ఎన్నో ఆధ్యాత్మికమైన విషయాలతో పాటు, సామాజికమైన సంగతులు కూడా మీ పత్రికలో వుండటం చాలా సంతోషం. మీ పత్రిక నన్నెంతో ఆకట్టుకుంది. మీ పత్రిక ఇంకనూ అభివృద్ధిచెంది, అనేక ఆత్మల రక్షణకు దోహదమవ్వాలని, ప్రార్థించుచున్నాను.



**బ్రదర్ వై.సోము రతన్ అరోరా**
కాకినాడ

ప్రభువునందు ప్రియ సహోదరులు వై. సోము రతన్ అరోరా గార్కి వందనాలు తెలియజేస్తున్నాం. క్రైస్తవనాడును చూచి స్పందించిన మీ విధానం నన్నెంతో ఆకట్టుకుంది. అనేకులు దేవుని వాక్యాన్ని బట్టి క్రైస్తవనాడును ప్రేమిస్తున్నారు.. సహకరిస్తూ బలపరుస్తున్నారు. వారి ఆదరణా మాకెంతో బలాన్నిస్తుంది. ఒకరికొకరం క్షేమాభివృద్ధి కల్గించుకోమన్న వాక్యం మనల్ని మరింత ముందుకు తీసుకెళ్తుంది. మనవలే రాష్ట్రంలోనూ, రాష్ట్రేతర ప్రాంతాల్లోనూ, వెబ్‌సైట్ ద్వారా క్రైస్తవనాడును చూస్తున్న అనేకుల కొరకు మరింత ప్రార్థించాల్సిన అవసరం ఉంది. ప్రార్థించాలని మిమ్మల్ని కోరుతూ... అందునుబట్టి 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తూ..

- బ్రదర్ వై. కనకరాజు

నూతన సంవత్సర శుభాకాంక్షలు



పాస్టర్ కె. సుందర్ రాజు
ఫౌండర్ & ప్రెసిడెంట్ ఆల్ క్రిస్టియన్ రైట్స్,
శ్రీ కాళహస్తి

# తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**



❖ యువత ఎక్కువగా 'వాలెంటైన్స్ డే' కోసం ఎదురుచూస్తారనుకుంటాం గాని వాళ్లు కూడా క్రిస్మస్ కోసమే ఎదురు చూస్తుంటారని ఓ ఆన్‌లైన్ ఓటింగ్‌లో వెల్లడైంది.

❖ ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో కలుపుకుని 'విద్యకోసం' ఖర్చు చేస్తున్న వ్యయం ఎనభై బిలియన్ డాలర్లు.




❖ పక్షుల్లో అతి ఎక్కువ ఎత్తులో ఎగరగలిగే పక్షి రాబందు. అది ఎంత ఎత్తులో ఎగురుతుందంటే సుమారు 36,900 అడుగులు.

ప్రపంచం మొత్తం మీద ఏడాది కాలంలో సుమారు యాభై బిలియన్ల డాలర్ల విలువ చేసే తినుబండారాలు అమ్ముడవుతున్నాయట.



❖ ప్రైవేటు రంగంలో అత్యధిక ఉద్యోగులకు కలిగియున్న సంస్థ 'వాల్ మార్ట్'. ఆ సంస్థలో రెండు మిలియన్ల మంది ఉద్యోగులు ఉన్నారు.

❖ మన దేశంలో అధిక బరువుతో బాధపడుతున్న పిల్లల్లో 8 సంవత్సరాలు పైబడినవారు 25 శాతం ఉండగా, 7 సంవత్సరాలలోపు వారు 18 శాతం ఉన్నారు.

❖ పొగతాగే వారి సంఖ్య ఎక్కువగా ఉన్న దేశం అమెరికా. ఆ దేశం స్మోకింగ్ రేట్ 28.7 శాతం.

❖ మనిషి తలమీద ఒక లక్షకుపైగా వెంట్రుకలు ఉంటాయి. అవి సంవత్సరానికి 12.7 సెంటిమీటర్లు పెరుగుతాయి.

ఏనుగు రోజుకు రెండు గంటలు నిద్రపోతాయట!




నూతన సంవత్సర శుభాకాంక్షలు




బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com

**N**orth **E**ast **W**est **S**outh

# సుప్రీం తీర్పులకు కట్టుబడాలి : హైకోర్టు



అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చేతీర్పులకు అన్ని కోర్టులు కట్టుబడి ఉండాలని హైకోర్టు స్పష్టీకరించింది. సుప్రీం తీర్పులకు విరుద్ధంగా తీర్పులిస్తే క్రమశిక్షగా రాహిత్యమేనని పేర్కొంది. హైకోర్టు న్యాయమూర్తులందరితో ధర్మాసనం ఏర్పాటై ఏకీభవించి అభిప్రాయం వ్యక్త పరచినా సుప్రీంకు విరుద్ధమైన ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది.

మొదటిపేజీ తరువాయి....

# CBCNC ఆస్తులు కాపాడండి!

ఆస్తుల విషయమై ట్రస్ట్ ఛైర్మన్ టి. ఐజక్ మరికొందరు పాస్టర్లు జనవరి 3న ఓ వినతి పత్రాన్ని సి.ఎం.కు అందజేసారు. తూ.గో.జిల్లా రామచంద్రాపురం ట్రస్ట్ భూముల్ని మాజీ మంత్రి పిల్లి సుభాష్ చంద్రబోస్ అనుచరులు ఆక్రమించారని, ఆ భూముల్లో నిర్మాణాలు కూడా చెపట్టారని పెర్కొన్నారు. తగిన చర్యలు తీసుకొని ఆస్తులను అన్యాక్రాంతం కాకుండేట్లు చూడాలన్నారు. సి.ఎం. ఈ విషయమై పరిశీలించి తగు చర్యలు తీసుకొంటానన్నారని ట్రస్ట్ వారు చెబుతున్నారట!

## మరలా సాగుతున్న జగన్ యాత్ర

అత్యధికులు మాత్రం కాంగ్రెస్సే తమ అధిష్టానమంటున్నారు. ఎప్పుడూ కూల్‌గా ఉండే విశాఖ జగన్ రాకతో వేడెక్కిందని ద్వితీయ తృతీయశ్రేణి నాయకులంటున్నారు.

## జయసుధ మార్గం దేవుడే నిర్దేశిస్తాడట!

ప్రభుత్వం సజావుగా సాగి ఆమె ఆయుస్సు కలిగి ఉంటే ఎమ్మెల్యేగా ఐదేండ్లు కొనసాగొచ్చు, దాన్ని కాదని జగన్ వెంట వెళ్తూ 'మరలా' భవిష్యత్తు దేవుడే నిర్ణయిస్తాడని చెప్పుటను ఎవరూ సమర్ధించరని కాంగ్రెస్ వారేకాదుగాని ఎందరో క్రైస్తవనాయకులు అంటున్నారు.

## విదేశీసొమ్ము... జైలుపాలు

స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు జరజాగ్రత్తపడాలి. విదేశీసొమ్ములతో సేవలు చేసేందుకు ఎన్నో సంస్థలున్నాయి. ఎటువంటి అధికారం లేకుండా విదేశీసొమ్ములు దండుకున్న ఓ సంస్థనిర్వాహకుడు ఈ మధ్యనే జైలుకెళ్ళినట్లు తెలుస్తోంది. అందువల్ల విదేశీసొమ్ములతో సేవలు వెలగబెట్టే వారందరు అందుకు సంబంధించిన ప్రభుత్వ అనుమతులు పొంది ఉండాలన్నది ఎరగండి.

## తొమ్మిది పదుల వయస్సులో తండ్రి!


ఈ మధ్యే హర్యానాలో 9 పదుల పైబడిన వయస్సున్న ఓ వ్యక్తి తండ్రైనాడు! అతని భార్యకు అతనికంటే దాదాపు 40 ఏండ్లు తక్కువట. బహు వృద్ధాప్యంలో పుట్టిన మగబిడ్డను వారు దేవుడిచ్చిన కానుగా భావిస్తున్నారన్నది వార్త. వృద్ధాప్యంలో అబ్రహాముకు బిడ్డలు పుట్టారంటే నమ్మశక్యం కాని వారు, వాదించేవారు ఈ వార్తకేం సమాధానం చెబుతారో! బైబిలు మాటలు ఎంతనిజమో తెలిపేందుకే దేవుడిలాంటి సాక్ష్యాలను లోకాన ఇస్తుంటారని బైబిలు పండితులు అంటున్నారు.

# తెలంగాణ.... తప్పదా?!

ప్రస్తుతం కాంగ్రెస్ హైకమాండ్ ముందున్న అంశమిదేనన్న దానిపై వాదోపవాదాలు బలంగా జరుగుతున్నాయి. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు పార్టీల స్థితిగతులను బట్టి హైకమాండ్ ఆలోచనలు మారేందుకు అవకాశమెక్కువన్న అభిప్రాయాలే వెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో అధికార పార్టీకి ప్రతిపక్షంలో ప్రధాన పార్టీ తెలుగుదేశమైతే, చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ అటూఇటుగా ఉంది. ఇక కొత్తగా రాబోతున్న జగన్ పార్టీ పరిస్థితి ఎలా ఉంటుందో. తెలంగాణ ప్రాంతంలో టీఆర్ఎస్ మునుపటి కంటే ఎంతో బలపడినట్లు మొన్నజరిగిన ఎన్నికల్లో రుజువైంది. పాలక ప్రతిపక్షాలకు కనీసం డిపాజిట్లు దక్కలేదు. అందుకుబలమైన కారణం తెలంగాణ వాసుల్లో సొంతరాష్ట్రం కావాలన్న కోరికే! రాష్ట్రపతి పాలన విధిస్తారన్న అనుమానం తెరపైకొచ్చినా అందుకు కాంగ్రెస్ సాహసించకపోవచ్చు. రాష్ట్రపతి పాలన తర్వాతైనా ఎన్నికలు జరపాలి. అప్పుడు కాంగ్రెస్ అడ్రసు గల్లంతవచ్చన్న బెంగ అధిష్టానంలో తప్పక ఉంటుంది. ఇలా ఎన్నో విపత్కర పరిస్థితుల మధ్య హైకమాండ్ తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటిస్తేనే ఎక్కువగా లాభపడుతుందన్నది తెలంగాణ ప్రాంత నాయకుల వాదన. సీమాంధ్రల్లోనూ ఆ వాదాన్ని బలపర్చిన వారూ లేకపోలేదు. కేంద్రం ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణను ప్రకటిస్తే ఒకే అధినేతగల ప్రాంతీయ పార్టీలకు రెండు రాష్ట్రాల్లోనూ పాలించే అవకాశం లేదు. ఒకవేళ అలా పాలించినా అది ఎన్నాళ్లో సాగుట కష్టం. ఒకచోట పాలిస్తూ ఇంకోచోట అజమాయిషీ చేసేందుకు అవకాశాలు దాదాపు మృగ్యమైపోతుంటాయి. కాబట్టి ప్రస్తుతమున్న ప్రాంతీయ ప్రతిపక్షపార్టీలు, రేపు జగన్ పెట్టబోయే పార్టీ కూడా సీమాంధ్రల్లోనే తమ ప్రభావం చూపగలవేమో గాని తెలంగాణలో చూపే ప్రభావం అంతంత మాత్రమే. ఇక తెలంగాణలో టీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్... సోనియా తెలంగాణ ఇస్తే గుడికట్టించే స్థానంటున్నారు. ఇంతకు ముందూ కేసీఆర్‌కు పదవిచ్చి జతకట్టిన అనుభవం కాంగ్రెస్‌కుంది. ఇక పార్టీపరంగా చూస్తే కాంగ్రెస్ జాతీయపార్టీ. ఢిల్లీ నుంచే శాసించే కేడర్ గల పార్టీ. దివంగతనేత వై.యస్. తర్వాత మునుపటిలానే పాలన ఢిల్లీ కనుసన్నల్లోనే జరుగుతుంది. తెలంగాణలోను కాంగ్రెస్‌కు ఢోకాలేదు. సమర్ధవంతమైన నాయకులున్నారు. ఇటు సీమాంధ్ర, అటు తెలంగాణలోను సునాయాసంగా గెలిచేందుకు కాంగ్రెస్‌కే అవకాశాలున్నాయన్నదే తెలంగాణా కాంగ్రెస్ నాయకుల నమ్మకం. ప్రత్యేక తెలంగాణ ఇవ్వక, రాష్ట్రంలోపాలన అస్థిరమై ఎన్నికల కెళ్తే మాత్రం తెలంగాణ ప్రాంతంలో టీఆర్ఎస్ తప్ప అన్ని పార్టీలు తుడిచిపెట్టుకుపోవుట ఖాయమంటున్నారు. అందువల్ల ఈ ప్రాంతంలో తెలంగాణ వాదం బలంగా ఉందన్నది అందరు ఎంతవేగంగా గుర్తించి సహకరిస్తే అంతమంచిదని తెలంగాణ ప్రాంత కాంగ్రెస్ నాయకుల్లో అభిప్రాయం బలంగా ఉంది. శ్రీ కృష్ణ కమిటీ ఇచ్చిన నివేదికపై ఢిల్లీ పెద్దల ప్రతిస్పందనకై ఇరు ప్రాంతాల వారూ ఎదురుచూస్తున్నారు. ఢిల్లీ నాయకులు శ్రీ కృష్ణ కమిటీ నివేదికను అధ్యయనం చేస్తూ అందరితోనూ చర్చించిన తర్వాతే నిర్ణయం తెలుపుతామంటున్నారు. చూడాలి మరి, ఢిల్లీ నిర్ణయం ఎలా ఉంటుందో..!

-బ్రదర్ వై. కనకరాజు


నూతన సంవత్సర శుభాకాంక్షలు




నూతన సంవత్సర శుభాకాంక్షలు 2011

తాళ్ళూరి రాజ్‌కుమార్,
శ్రీమతి సునీత,
టి.జి.ప్రిన్సిఏంజిల్,
టి.జి.స్టీవెన్స్



# సేవకులెవరు?

ప్రియులారా! నేటి దినాల్లో అనేకులు సేవకులుగా మనకి కనబడుతుంటారు. అయితే సేవ అంటే ఏమిటో తెలియని వారు కూడా సేవకుల అవతారమెత్తుతున్నారని ఎక్కువగా వినబడుతుంది. సేవకొచ్చిన వారెవరికైనా ఉండవలసిన ముఖ్య లక్షణాల్లో తగ్గింపు ధోరణి ఒకటి. అన్నిటికంటే ప్రముఖ్యమైనది వారు బైబిలును సంపూర్ణంగా ఎరుగుటకు ఇష్టపడాలి. దినదినం వాక్యంలో బలంగా ఎదగాలి. దీనికి అంతం అంటూ ఉంటే అది మన జీవితాలకు భూమిపై ముగింపు రోజు మాత్రమేనని గ్రహించాలి. నేడు ఎందరో సేవకులకు అసలు బైబిలులో కనీస జ్ఞానం కూడా ఉన్నట్లు అగుపడదనిపిస్తుంది. ఎందుకంటే ప్రభువు తన గ్రంథంలో తనను గూర్చిన విషయమేదైనా ఒకేచోట చెప్పలేదు. కొంత ఒకచోట ఇంకొంత మరోచోట చెప్పారు. మిడి మిడి జ్ఞానంగల సేవకులెందరో వాటిని సంపూర్ణంగా ఎరుగక ఏదో ఒకచోట ఉన్న వచనాన్ని చదివి బోధించేస్తారు. అదే వచనానికి సంబంధించిన సంపూర్ణ వివరణ ఇచ్చు వచనాలు ఇంకెక్కడున్నాయో వెదకరు. అందువల్ల వారు బోధించినది అసంపూర్ణంగా ఉంటూ అనేక సందేహాలకు తావిస్తుంటుంది. దానిలో సందేహమెవరైనా అడిగితే ఠక్కున వారిచ్చే సమాధానం ' అలా అడుగకూడదు బ్రదర్ ' అంటుంటారట! కొందరైతే ప్రార్థన చెయ్యండి అదే తెలుస్తుందని వింతగా జావాబిస్తారట! అదే నిజమైతే బైబిలు చదువుటెందుకు. ప్రార్థిస్తే మనకు అన్ని దేవుడే చెప్తాడుగా! మన ఎదురుగా వాక్యరూపాన బైబిలు ఉండగా అది చదివి గ్రహించక ప్రార్థన చెయ్యమనడం చోద్యంగానే అన్పిస్తుంది. మన హృదయాల్లో వాక్యాని (యేసుక్రీస్తు) కి చోటివాలి. అపుడు పరిశుద్ధాత్ముడే వాక్యంలో గల అనేక విషయాలను మనకు సునాయాసంగా నేర్పగలరు. అందుకోసం ప్రార్థన చేయాలి. అది దేవునికి ఇష్టం. అది దేవుని చిత్తం. మనకు అతీతమైన మన బ్రతుకు సంగతులను గూర్చి ప్రార్థిస్తూ, మన పరిధిలోనున్న వాటిని మనమే చక్కబెట్టుకోవాలి. అట్టివారిని దేవుడు తన సేవలో బహు బలంగా వాడుకొంటారు. బైబిలును, అందున్న దైవ ఉద్దేశ్యాలను ఎరుగుటకు దానిని మనం పూర్ణమనస్సుతో చదివి గ్రహించవలసిందే. అందుకోసం మనయెడల సమస్తము చేయగల దేవునికి ప్రార్థించాలి. అటువంటి ఆసక్తి ఉన్నవారి యెడల దేవుడే కృపచూపి తన జ్ఞానంలో మరింత లోతైన విషయాలను తెలియజేసేందుకు జ్ఞానంగలవారి యొద్దకు నడిపిస్తారు. ఇది నేడు లోకంలో ఉన్న బైబిలు గ్రహించి బోధిస్తున్న వారెందరికో అనుభవమే. సేవకులలో కొందరు దర్శనమొచ్చింది అంటారు. కొందరు దేవుడు మాట్లాడారంటారు. ఇంకొందరు ఆత్మ వచ్చిందని పిచ్చిపిచ్చి కేకలు వేస్తుంటారు. ఆ సమయంలో వారేం మాట్లాడతారో ఎవరికీ అర్థంకాదు. దాన్ని చూసిన 'అమాయక క్రైస్తవభక్తులు' వారు దేవునితో మాట్లాడుతున్నారని భ్రమపడతారు. వారిని గొప్ప దైవభక్తులుగా కొలచి తమకున్నదంతా వారికి దోచిపెడుతుంటారు.

ప్రియులారా! మీకొక విన్నపం... క్రైస్తవనాడు సేవకుల మంచిని గూర్చి మరియు వారు చేయు మోసపుమాటలగారడీని గూర్చి 'లేఖనాల ప్రకారం' వివరిస్తుంది. చదివి గ్రహించి లేఖనప్రకారం జీవించువారిని మరెక్కువ సన్మానానికి పాత్రులని ఎంచి, సన్మానించండి. లేఖనాలకు భిన్నంగా సేవకులెవరైనా కనబడితే నిలబెట్టి ప్రశ్నించి సరిచేయండి. క్రీస్తునందు మనకు అదే ఆశీర్వాద కారణాల్లో ఒకటని గ్రహించండి. అంతేగాని సేవకుల్ని ఏమైనా అంటే శాపాలు వస్తాయి అనే భ్రమలో ఉండకండి. వారిని ఖండించి, బుద్ధి చెప్పమని బైబిలే చెప్తుందని మీరెరగండి. నిజ సేవకుల్ని అంటే మీకేమైనా అవుతుంది అనుటలో అర్థముంది గాని సేవాముసుగులో దేశాలు పట్టి తిరుగుతున్న ధనవంతులైన వారు, వారి ఇండ్లదగ్గరే మకాం వేసేవారు సేవకులెలా అవుతారు? ఆలోచించండి! మీ దగ్గరకొచ్చే సేవకుల్ని సేవాభారం ఉన్నవారా? కారా? అన్న విషయం మీరు చాలా సుళువుగా పరీక్షించి తెలుసుకోవచ్చు. అలా తెలుసుకోవాలంటే మీరు బైబిలును 'ఆదివారం పుస్తకం'గా మాత్రమే చూడొద్దు. **'బైబిలు నిత్యం మనల్ని నడిపించు దేవుని శక్తి'**యని గ్రహించి దినదినం దానిలో ఎదగాలి. అప్పుడే దేవుని ఆశీర్వాదాలు దానంతట అవే వచ్చి మన తలుపు తడతాయి. మనల్ని బట్టి అనేకులు మనలా ఆలోచించువారుగా తయారయిమాట్లాడుతున్నారా? లేక మీ కుటుంబ విషయాలతో ఆనందంగా మిమ్మును మభ్యపెట్టి 'తమపని' తాము జరుపుకొని వెళుతున్నారా? అనేది మీరందరు గ్రహించవలసిన అతి ప్రాముఖ్యమైన సంగతి. దీనిని బట్టే సేవకుల లక్షణాలను మీరు సుళువుగా తెలుసుకోగలరు. మిమ్మును మీ కుటుంబాన్ని పొగడు వారు సేవకులెలా అవుతారు. మనందరము పొగడవలసింది, కీర్తించవలసింది, ఎరుగవలసింది తండ్రియైన దేవునిని, ఆయన అద్వితీయ కుమారులైన యేసుక్రీస్తుని మాత్రమే. ధనవంతులైన వారింటికే వెళ్లువారు అధికంగా కనబడతారని, బీదలను పట్టించు కొననివారు అధికులని ఆంధ్రా అంతటా ఎందరో విశ్వాసులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఈ పరిస్థితి మరాలి. **సేవకులైనవారెవరైనా అందర్ని సమదృష్టితో చూడాలి. అందరి యెడల ప్రేమను కనబర్చాలి. వారెళ్ళిన ఇంటివారికి క్రీస్తును గూర్చి బోధించాలి. ఆ మాటలే విశ్వాసులైన వారి యెడల కృప చూపుతాయి.** తరువాత మాత్రమే వారి క్షేమ సమాచారములకొరకు విచారించి, అక్కరతలకొరకు విజ్ఞాపన చెయ్యాలి. ఆలాగున ఎవరు చేస్తారో వారు సేవకులనబడుదురని బైబిలునందున్న వచనాలనబట్టి ఎందరో పండితులు సెలవిస్తున్నారు. ప్రియమైన విశ్వాసులూ! **మీకు తెలిసిన సేవకులు ఎంతసేపూ లోకంలో ఉన్నవాటిని గూర్చియే మీతో మాట్లాడుతున్నారా? లేక లోకాలకు కర్తయైన దేవుని గూర్చి మాట్లాడుతున్నారా**యని మీకై మీరు ఆలోచించుకొని జాగ్రత్తపడి, ప్రభువును వేడండి. ఎంతో జాగ్రత్తగా మన బ్రతుకులను క్రీస్తునందు గడపవలసిన రోజుల్లో మనమున్నాము జాగ్రత్త సుమా!




## ఆలివ్ ఆయిల్ ఉపయోగాలు

❍ ఆలివ్ ఆయిల్ చర్మంలోకి త్వరగా ఇంకుతుంది. కాబట్టి ఫలితం కూడా త్వరగా కనిపిస్తుంది. ఆలివ్ ఆయిల్‌తో మసాజ్ చేయడం వల్ల చిన్న చిన్న నొప్పులు తగ్గుతాయి. దీనిని యూరోపియన్ దేశాలలో వందల ఏళ్లుగా వాడుతున్నారు కూడా.

❍ రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ ఆయిల్‌లో అంతే మోతాదు చక్కెర కలిపి ముఖం, మెడ, చేతులకు పట్టించి వలయాకారంగా రుద్దుతూ పది నిమిసాల సేపు మర్ధన చేయాలి. ఇది మృతకణాలను తొలగించడంతో పాటు చర్మానికి పోషణనిస్తుంది.

❍ ఒక టీ స్పూన్ ఆలివ్ ఆయిల్‌లో అంతే మోతాదులో ఉప్పు కలిపి పెదవులకు రాసి సున్నితంగా మర్దన చేయాలి. ఇలా చేయడం వల్ల పొడిబారిన చర్మం సన్నగా పొట్టులా రాలిపోతుంది. పెదవులు చలికి గట్టిపడి పగుళ్లు రాకుండా ఉంటాయి.

❍ చలి కాలంలో వారానికి ఒక రోజు ఆలివ్ ఆయిల్‌ను ఒంటికి పట్టించి మర్దన చేసి ఒక గంట తర్వాత స్నానం చేస్తే మరే ఇతర సౌందర్య చికిత్సలు చేయాల్సిన అవసరం ఉండదు. ఒళ్లునొప్పులుగా, బద్ధకంగా ఉన్నప్పుడు కూడా గోరు వెచ్చని ఆలివ్ ఆయిల్‌తో మసాజ్ చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

❍ ఇది చర్మ లావణ్యాన్ని పెంచడం మాత్రమే కాకుండా శరీరం లోపలి కీళ్లవాతం లాంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది.

**చేసింది చేసినట్లు... చేయంది చేయనట్లు... చెబుతుంది 'క్రైస్తవనాడు'. అందెట్టి పక్షపాతమూ లేదు. తరతమ బేధాలు అసలే లేవు. లోక ఐశ్వర్యాల కోసం కాదు మా ఆరాటం! క్రీస్తు ఐశ్వర్యం కోసమే మా పోరాటం!! పొందిన క్రీస్తు ఐశ్వర్యాన్ని అనేకులకు చేరివేయుటకే మా ఆరాటం!!! తద్వారానే 'క్రైస్తవనాడు'కు ఆశీర్వాదమన్నది బాగుగా ఎరిగినవారం. అందుకు సహకరిస్తున్న మీకూ మా వందనం.**



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?!

'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'


# మతభేద బోధలు మానాలి!

బైబిలునుబట్టి గాక హైందవ గ్రంథాలు, పుస్తకాలను బట్టి వాటిని క్రీస్తుకు అన్వర్తిస్తూ ఆయా ఆధ్యాత్మిక రచయితల్ని పొగడుతూ వారిని ప్రసన్నం చేసుకోనేందుకు ప్రయాసపడుతున్నవారు కొందరు. మరికొందరైతే ఆయా గ్రంథాలు, పుస్తకాల్లోనున్నది వారికి అర్థంకాలేదని (వీరికేదో అర్థమైనట్లు!), అర్థమైతే వారందరూ క్రీస్తుని ఎపుడో అంగీకరించేవారని భ్రమపడుతూ అనేకుల్ని భ్రమపరుస్తూ తమ పబ్బం గడుపుకుంటారు.

పై రెండు కోవలవారికి అసలు బైబిలే అర్థంకాలేదని బైబిలు లేఖనాల్లో పట్టున్నవారు చెబుతుంటారు. బైబిలు చెబుతూ తద్వారా తమ బ్రతుకులను వెల్లదీస్తున్న వీరు ముందుగా బైబిలు ఎరుగుటకు ప్రయత్నించాలంటున్నారు. దేవుడు అందరికీ దేవుడు. అట్టి దేవున్ని తెలిపే గ్రంథం బైబిలన్న నమ్మకం వీరికుంటే... అర్థమైతే అందున్న దేవునినే అందరికీ బయల్పరచవచ్చు. అందుకు వేరే వాటి జోలికెళ్లక్కరలేదంటున్నారు. అలా వెళ్తే దేవుడు బైబిల్లో ఏదో వ్రాయించుట మరచాడని, అందువల్లే బైబిల్లో లేనిది ఇతర వాటిలో ఉందన్న అనుమానానికి తెరతీసినట్లేనన్నది లేఖనాల్లో పట్టున్న వారి వాదన. అలా మరచుటే నిజమైతే దేవునికి మతిమరపు ఉన్నట్లే గదా! మతిమరపు ఉన్నవాడు దేవుడెట్లవగలడు? అన్న ప్రశ్న ఉత్పన్నమవక మానదు. కాబట్టి సంపూర్ణంగా దేవుని తెలియజేసే గ్రంథమైన బైబిలును బట్టే... అందున్న లేఖన గూఢార్థాలను గ్రహించి బోధించుటను బట్టే దేవుని ఎవరికైనా 'సుళువుగా' తెలుపగలరని చెబుతున్నారు. ఇందుకు విరుద్ధంగా ఎవరూ బోధించినా అది రాజ్యాంగ విరుద్ధము కూడా అంటున్నారు. అందువల్లే అనేకచోట్ల మతభేదాలు పుడుతున్నాయి. తద్వారా అనేక అల్లర్లు చెలరేగుతున్నాయి. ఎందరో అమాయకులు ఇబ్బందుల పాలవుతున్నారు.

**★ .... జ్ఞానమని అబద్ధముగా చెప్పబడిన విపరీతవాదములకును దూరముగా ఉండుము.**

పై వాక్యము అట్టి మతభేద బోధకులకు ఓ హెచ్చరికని గుర్తించాలి. ఎందుకంటే 'పిలువబడిన వారికే క్రీస్తు దేవుని శక్తియును జ్ఞానమునైయున్నాడు' అని దేవుడు బైబిల్లో మరోచోట వ్రాయించారు. పిలువబడిన మనకు క్రీస్తు దేవునిశక్తియును జ్ఞానమునైయున్నాడు. అట్టి మతబేధ బోధకులు క్రీస్తును దేవుని శక్తి జ్ఞానముగా భావించుట లేదనే వారి ప్రవర్తన బోధలను బట్టి ఎవరికైనా సుళువుగా తెలుస్తుంది. అట్టివారు ఇప్పటికైనా మారాలి! అలాంటి బోధలతో మునుపు ఎందరో దెబ్బలు తిన్నారు. కోర్టులకీడ్వబడ్డారు, శిక్షించబడ్డారు. ఇకపై అలా ఎవరూ బాధలు పడరాదన్నదే క్రైస్తవనాడు ఆశ! ఆశపడే ప్రాణాన్ని తృప్తి పరుస్తానన్న దేవుని వాక్యమే మాకు బలం. అందుకు 'దేవునికి స్తోత్రము'.




లోకుల / విశ్వాసుల మాట....

## అవునా? కాదా? పేరుకే గొప్పోళ్లు!

అనేకుల బోధల్లో దేవుని పిల్లలమని, రాజులమని, యాజకులమని ఇంకా అనేక రకాలుగా గొప్పోళ్లమని చెప్తుంటారు. కానీ వారి బ్రతుకుల్లో అందుకు తగ్గ విలువలను కన్పరచరు. నోరు విప్పితే చాలు బీద అరుపులే. సహకరించే వారి దగ్గరైతే మరీను. మీరు సహకరించకపోతే మాకు బ్రతుకే లేదంటారు. మొత్తానికి ఎలాగోలా వారిని బుట్టలో పడేసి తమ పబ్బం గడుపుకుంటారు. దేవునిలో అలాంటి వారు దౌర్భాగ్యులే. మీరా లిస్టులో ఉన్నారేమో సరిచూచుకోండి. అట్టివారు పేరుకే గొప్పోళ్లు! దేవుని దృష్టిలో నిరంతరం ముష్టోళ్లే!

**లోకోక్తి :** ✲ ఇతరుల దు:ఖాలని చూసి ద్రవించి, సానుభూతి కురిపించలేని కఠిన హృదయాలు సృష్టికే కళంకం వంటివి. - ఎ. హిల్

✲ మిత్రుల్ని కానీ శత్రువుల్ని కానీ సృష్టించేది మీ ప్రవర్తనే. - చాణక్య

# సమాధానమంటే..?

వై ఎల్ ఆరార్

నేటి క్రైస్తవుల్లో అనేకులు మీకు సమాధానం కలుగుగాక అని ప్రవచించుట చూస్తుంటాం. కాని సమాధానం ఎక్కడనుండి కలుగుతుంది?ఎందుకు కలుగుతుంది? అసలు సమాధానమంటే ఏంటి ? ఇవన్నీ వారిని అడిగితే చెప్పుటకు సందేహిస్తూ తటపటాయించువారనేకులు. ఇలా 'సమాధానం కలుగుగాక' అని ఎక్కడబడితే అక్కడ అనేకుల మధ్య వారిష్టమొచ్చినట్లు అనేస్తుంటారు. అనే ముందు దాని అర్థమేంటి? ఎక్కడ ఆ పదాన్ని ఉపయోగించాలి? అని ఎంతమాత్రం ఆలోచించరు. ఇదీ నేటి క్రైస్తవలోక పరిస్థితి. ఊదినదేదో మీటినదేదో తెలుసుకోమని, లేకపోతే ఆ మాటకు విలువే ఉండదని దేవుని లేఖనం చెబుతుంది. అటువలే మనం మాట్లడే ప్రతి మాటకు ముందు మనకు అర్థం తెలిస్తేనే కదా మాట్లాడగలం. అర్థం తెలియనప్పుడు ఆ పదాలను ఎలా ఉచ్ఛరించగలం? ఓసారి ఆలోచించండి.

**★ సమాధానం లేని సమయిమున- సమాధానము సమాధానము అని వారు చెప్పుచు నా జనుల గాయమును పైపైన మాత్రమే బాగు చేయుదురు.**

చూచారుగా దేవుని మాట ఎంత స్పష్టంగా ఉందో. ఇప్పుడాలోచించండి, 'సమాధానం కలుగును గాక' అని కలిసిన ప్రతి ఒక్కరిదగ్గర ఉచ్ఛరించటం తగునా! అలా చేయుట వలన జనుల గాయాలు పైపైన మాత్రమే బాగు చేస్తారని దేవుని లేఖనం చెబుతుంది. **క్రైస్తవుల మాటలు కీళ్లను మూలుగును విభజించునంత మట్టుకు దూరుచు హృదయము యొక్క తలంపులను, ఆలోచనలను విభజించేదిగా ఉండాలే గాని పైపైన గాయాలను బాగుచేసేదిగా ఉండరాదు.** సమాధానానికి నిర్వచనం దేవుడు చెప్పలేదా? అట్లనరాదు. ఎందుకంటే తన గ్రంథంలో వాడిన ప్రతి పదానికి నిర్వచనం తన గంథ్రమైన బైబిల్లో పొందుపర్చారు. వాటిని చదివి గ్రహించుకుందాం. యేసుక్రీస్తు తన జీవితకాలంలో ఎవరికీ తెలియని అనేక విషయాలను ప్రస్తావించినట్లు మనం బైబిలునందు చూడగలం. దేవుని బిడ్డలు వాటిని గ్రహించేట్లుగా ఉండాలని యేసుక్రీస్తు ద్వారా దేవుడు బయలుపర్చారు. ఆయన చెప్పిన మాటయమనగా....

**★ శాంతి మీకనుగ్రహించి వెళ్లుచున్నాను. నా శాంతినే మీ కనుగ్రహించుచున్నాను.**

యేసుక్రీస్తు శాంతిని అనుగ్రహించినట్లు మనం చూస్తున్నాం. ఆ శాంతి ఆయనదేనని కూడా స్పష్టం చేసారు. గాని బైబిల్‌లో 'శాంతి' అనేపదానికి మూలభాషలో 'సమాధానం' అని ఇవ్వబడింది. అంటే యేసు క్రీస్తు అనుగ్రహించింది శాంతినా? సమాధానాన్నా? ఆయన చెప్పిన మాటల్లో మరో వచనం చూచినట్లైయితే...

**★ ఆ యిల్లు యోగ్యమైనదైతే మీ సమాధానము దాని మీదికి వచ్చును. అది అయోగ్యమైనదైతే మీ సమాధానము మీకు తిరిగి వచ్చును.**

దేవునికొరకు బ్రతికేవారు, ఆయనయందు విశ్వాసముంచేవారి ఇల్లు యోగ్యమైనదని పై లేఖనం సెలవిస్తుంది. సమాధానం నిలవాలంటే ఆ ఇంట్లో ఉన్నవారిలో దైవికలక్షణాలు ఉండాలి. అలాగే దేవుడు వారికనుగ్రహించిన శాంతి వారిలో ఉండాలి. అలా ఉంటే సమాధానానికి పాత్రులవగలరని పై లేఖనాలను బట్టి అర్థమవుతుంది. దీనిబట్టి శాంతి ఉన్న చోట సమాధానం నిలుస్తుంది. లేనిచో ఆ సమాధానం ప్రవచించినవారి యొద్దకే తిరిగి వచ్చేస్తుందని లేఖనం చెబుతుంది. శాంతి ఎలా కలుగుతుందో ఒకసారి చుద్దాం.

**★ ఎవని మనస్సు నీ మీద ఆనుకొనునో వానిని నీవు పూర్ణ శాంతి గల వానిగా కాపాడుదువు.ఏలయనగా అతడు నీ యందు విశ్వాసముంచి యున్నాడు.(యెషయా 26.3)**

చూచారుగా దేవుని వాక్యం. ఎవరి మనస్సైతే దేవునిని ఆనుకొని ఉంటుందో వారికి పూర్ణ శాంతి కలుగుతుందని దేవుడు తన ప్రవక్త ద్వారా చెబుతున్నారు. దేవుని శాంతి మనలో ఉండాలంటే ఆయన యందు విశ్వాసముంచాలన్నది ప్రధానమైనది. తద్వారా మనకు పూర్ణశాంతి కలుగుతుంది. అప్పుడు మన ఇల్లు యోగ్యమైనదై సమాధానం నిలుస్తుంది. గ్రహించారుగా సమాధానం అంటే ఎంటో, ఏవేళలో నిలుస్తుందో. మన కుటుంబాలు నిత్యం శాంతి సమాధానాలతో ఉండులాగున తండ్రియైన దేవునికి ప్రభువైన యేసుక్రీస్తువారిని ఎల్లవేళలా వేడుకుందాం. - ఆమెన్.

# ప్రభువు చేయమన్నదొకటి! వీరు చేస్తున్నదొకటి!!

యేసుక్రీస్తు తన వారికి చేయమన్న పని సువార్త ప్రకటించుటని బైబిలు స్పష్టీకరిస్తుంది. అది గ్రహించక అనేకులు సాతాను తంత్రాలకు పడిపోయినవారుగా లోకాన కనబడుతున్నారు. ప్రభువు సర్వలోకానికి సువార్త ప్రకటించమని చెబితే అది మరచి, లేఖనాలను సరిగ్గా గ్రహించక సాతాను తంత్రాలకు పడిపోయినవారు తమ ధనాన్ని అనేక రకాలుగా దుర్వినియోగపరుస్తున్నారు. సర్వలోకానికి "సువార్త" ప్రకటించమన్నారే గాని, సర్వలోకంలో తన కొరకు ఆలయాలు కట్టించమనలేదు. పాటలు పాడమనలేదు. ప్రార్థన చేయమనలేదు.మొదటిది సువార్తే తర్వాతే ఇవన్నీ. అవేవీ మానవ మనసుల్ని మార్చలేవని గ్రహించండి. 'సువార్తే హృదయాంతరాల్లోకి చొచ్చుకుపోయి ఎవర్నైనా దేవునివైపు నడిపించగలదు'. అందువల్ల మీకు దేవుడిచ్చిన సొమ్మును మందిర రూపాన రాళ్లపాలు చేయకండి. అలా చేయువారెవరైనా లేఖనాలను సరిగా గ్రహించనివారే! కోట్లాది రూపాయలు ఒకే చోట రాళ్లపాలు చేయమని దేవుడు చెప్పడని గ్రహించండి. అదే డబ్బుతో అనేక ప్రాంతాల్లో క్రీస్తునెరగనివారికి క్రీస్తుని గూర్చి తెలియపరచవచ్చని గ్రహించండి. దేవాలయాలు నిర్మించువారు దేవుని రాజ్యసువార్తకు హద్దులు నిర్మించేస్తున్నారని గుర్తెరగాలి. సువార్తకు హద్దులు నియమించుటకు ఎవరికి అధికారం ఉంది? ఆలోచించండి! ఇటువంటి నిర్మాణాల వల్ల ఎందరో పాస్టర్లు ధనవంతులై క్రీస్తుకు దూరమవుతున్నారని లోకం కోడైకూస్తోంది. వారికి అలా కూడిన వెంటనే తమ పాత స్థితిని మరచి, మరొక దాతకై లోకాన వెదకుతూ ఆ వెదకులాటలో తలమునకలై పోతున్నారని తెలుస్తోంది. అక్కడ నుండే భ్రష్టత్వం వారికి సంభవించిందని స్పష్టంగా అటువంటి వారిని చూస్తే తెలుస్తుంది. అట్టి వారు ధనానికిచ్చిన ప్రాముఖ్యత క్రీస్తునెరుగుటకు, ప్రకటించుటకు ఇచ్చుట లేదని అనేక ప్రాంత క్రైస్తవులెందరో సాక్ష్యమిస్తున్నారు.కాబట్టి క్రైస్తవ ధనవంతులారా మీరేమి చేయుచున్నారో చూచుకోండి!

## మీకోసం... చిట్కాలు!

◆ కుట్టుమిషన్ సూదులు పదును తగ్గినట్లనిపిస్తే దారాన్ని తొలగించి సాండ్‌పేపర్‌ను కుట్టాలి.

◆ సూదులు తుప్పుపట్టినట్లయితే వాటిని నేరుగా మంట తగిలేటట్లు కాని వేడి తగిలేటట్లు కాని ఉంచాలి. వేడెక్కిన సూది నుంచి తుప్పు రాలిపోతుంది. అప్పుడు సబ్బుతో కడిగితే కొత్తవాటిలా ఉంటాయి.

◆ వేజలిన్ కాని కోల్డ్‌క్రీమ్ కాని అయిపోయిన తర్వాత ఆ డబ్బాల్లో ఉంచితే సూదులు తుప్పు పట్టవు.

◆ పొరపాటున సూది కింద పడిపోయినట్లయితే... దానిని వెతకడానికి సూది పడిన ప్రదేశంలో ఆయస్కాంతాన్ని ఉపయోగించాలి. సూది అయస్కాంతానికి అతుక్కుంటుంది.

2011
నూతన సంవత్సర శుభాకాంక్షలు
ప్రభువునందు సహోదరుడు

ఎ.రాజ్‌కుమార్
అడ్వకేట్, విశాఖపట్నం

క్రైస్తవనాడు / ఎడిటర్ / వై. కనకరాజు
అన్నింటికీ ఒకటే అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.- 2, పాత డైరీఫారం,
విశాఖ - 40, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు
తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com

# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

## అంశం : మతమనే ముసుగులో మగ్గుతున్న క్రైస్తవ్యము

(రెండవ భాగం)


పాస్టర్ కె. సుందర్ రాజు

ఇప్పుడు మన ముందు 2 ప్రశ్నలు వున్నాయి. 1. క్రైసవ భక్తి అనుభవించే ఏ ఒక్కరూ దాన్ని మతమని ఒప్పుకోరు. అది సత్యమార్గమే గాని అందరిలాంటి మతము కాదని భక్తినెరిగిన ప్రతివారు ఒప్పుకొనే నగ్న సత్యమది. 2వదిగా మతము కాదని అనడానికి వీలుకాదు. కారణం ఉదాహరణకు ఒక రెవిన్యూ కార్యాలయానికి పోయి వారిచ్చే అప్లికేషన్ ఫారం పూరించడానికి ఏ మతమని రాయాలి. ఏదోఒకటి రాయాలిగా రాయకపోతే కులధృవీకరణ పత్రం వారివ్వరు. బిడ్డల భవిష్యత్తు పాడవుతుందని అందరికీ తెలుసు! ఏమి చేద్దాము! ప్రస్తుతము ఏమి చేస్తున్నారు మీరెమి చెయ్యాలనుకుంటున్నారు? ఇలాగ తెలిసి కొందరు, తెలియక కొందరు మతమనే ముసుగులో మగ్గి ఎందరో ఇప్పటికి ఎంత నష్టపోయారో తెలుసా! దైవ జనాంగమా ఇప్పుడు క్షుణ్ణంగా గమనించాలి. మీరు కొందరిని బాగు చేయువారు కావాలి. ఇప్పుడు మనది మతమా, మార్గమా గత కాలములో క్రీస్తును దేవుడుగా నమ్మిన ప్రజలు ఎలా వున్నారు. వారి స్థితి ఏమిటి? ప్రస్తుతము మన పరిస్థితేమిటి? రాబోవు కాలానికి మన తరువాత వచ్చువారి స్థితి ఏమవ్వాలి? ఆలోచన చేయండి. గతకాలములో వున్న హిందూ మతమును చట్టం దృష్టిలో ఒప్పుకొందామా లేక ప్రస్తుతము మనము నమ్మి సత్యముగా ప్రకటించబడే క్రీస్తు సత్య సువార్తను క్రైస్తవ మార్గమును సత్యము కాదు అది ఒక మతమని ఒప్పుకుందామా? ఎవరిని విడిచి పెడదాము? మతము కావాలంటే సత్యాన్ని వదలాలి. సత్యము కావాలటే మతమును వదులుకోవాలి. రెండు కావాలంటే వీలుకాని విషయం. సత్యం నిత్యత్వాన్నిస్తుంది. మతము నాశనానికి తీసుకెళ్లుతుంది ఎలా! మత ముద్ర మనకు ఎంత నష్టాన్ని కలుగజేసిందో, ఎంత గొప్ప దారుణంగా మారిందో ఒక్కొక్క విషయం మీ దృష్టికి తెస్తాను గ్రహించండి. మనము హైందవభక్తిలోనే వుండి వుంటే ఇంటి స్థలము నుండి ఆఫీసు ఉద్యోగము దాకా యస్.సి. కులస్థులుగా ఢోకా లేకుండా అనుభవించేవారు. కానీ క్రైస్తవ భక్తి చేసి కోలుకోలేని కష్టాలు మన క్రైస్తవ భక్తులకు తెలియకనే అనుమతించబడ్డాయి. రెండవదిగా మనము హైందవభక్తిలోనే ఉండి వుంటే మన జాతరకు, మన ఉత్సవాలకు దండలేసుకొని నెత్తిన తట్టలు మోయడానికి ఎమ్.ఎల్.ఏ. నుండి సి.యమ్ దాకా మన తిరణాళ్ళకు వచ్చి ఏకీభవించేవారు. ఎంతో ధన సహాయం అందించేవారు. ఇప్పుడు మన చర్చిలోకి ఆహ్వానిస్తే ఎమ్.పి. కాదు, యమ్.ఎల్.ఏ. కాదు కనీసం యమ్.ఆర్.ఓ. కూడా రాడు. ఒకవేళ అతికష్టం మీద వచ్చినా, ఎపుడొస్తారు. ఎలక్షన్స్ అప్పుడు, ఎందుకు వారి అవసరార్దం. కారణం మనము మతస్తులమని. ప్రియా దైవజనాంగమా మతమనే ముసుగులో మనల్ని ఈ ప్రభుత్వ యంత్రాంగము ఎంత అణిచి వేసిందో గమనించండి. కనుక ప్రస్తుతము మనము ఏమి చెయ్యాలో ఆల్ క్రిస్టియన్ రైట్సు ఇచ్చే సూచనలు సలహాలు గమనించి మేలైన దాన్ని చేపట్టండి. మతము మతి నుండి మనుష్యుల అభిప్రాయము మేర ఉద్భవించినది. అది ఎంత వరకు ప్రయోజనమో వారికే తెలియును. మహిమ, సత్యము సత్యాన్వేషకుడైన ప్రతి మనిషికి స్వర్గమార్గము. మతము మానవకోటిని మలినానికి నడిపిస్తుంది. లేక స్వార్థపరునిగా మార్చేస్తుంది. ప్రపంచంలో దాదాపుగా 150 మతములున్నాయి. ఇంకెన్ని వస్తాయో తెలియదు. క్రొత్త క్రొత్త మతములు ఉత్పన్నమవుతున్నాయి. కొత్తకొత్త దేవుళ్ళు పుట్టుకొస్తున్నారు. అలాగనే పరిశుద్ధ గ్రంథమైన బైబిలునందు కొందరు వేరే మతములో వుండి సత్యవంతుడైన క్రీస్తు యేసు సత్యమార్గమును నమ్ముకొన్నారు. వారికీ సొంత మతము ఉండేది. ఆ మతాన్ని వదిలి సమస్త వైభవమును ఆస్తి, ఐశ్వర్యమును వదిలి పెట్టి సత్యము కోసము సాహసించారు. దాని కోసమే వారి ప్రాణాలను సహితము క్రీస్తు కోసము త్యాగము చేశారు. వారెవ్వరంటే.. యూదులు. వారిది యూదా మతము, ఆ మతస్తుల సాక్ష్యం గమనించుదాము. అపోస్తులుడైన పౌలు అగ్రిప్పరాజు ఎదుట మతపరమైన సాక్ష్యమును వివరిస్తున్నాడు. బాల్యము నుండి నన్ను ఎరిగిన మీరు నేను ఇచ్చు సాక్ష్యము నేను బ్రతికిన బ్రతుకు ఎలాంటిదో యూదులందరు ఎరుగుదురు. వారు మొదటి నుండి నన్ను ఎరుగుదురు. కనుక సాక్ష్యమిచ్చుటకు వారికిష్టమైతే నేను మన మతములోని బహునిష్ట గల పరిసయ్యుడనుగా ప్రవర్తించినట్లు చెప్పగలరు. ఇది ఈ వ్యక్తి యొక్క మతనిష్ట గల పరిసయ్యుడనుగా ప్రవర్తించినట్లు చెప్పగలరు. ఇది ఈ వ్యక్తి యొక్క మతనిష్టత, అపో 26 :4,5ను గమనించగలరు. యూదుల ధర్మ శాస్త్రం ప్రకారం మతమంటే అర్థము విశ్వాసము గలతి 1:24 అట్లు ప్రపంచములో ఎందరో ప్రజలది. ఒక మతముగా లిఖితము చేయబడినది. కానీ వారు ఆ మతము నుండి క్రీస్తు సత్యమార్గములోనికి రావడము, మత విశ్వాసము నుండి మహిమ గల యేసు నందు విశ్వాసముంచి రక్షణ ఆనందమును అనుభవిస్తున్నారు. మనలో కొందరు ప్రభుత్వమును ఎదిరించిన విశ్వాసులు దేవుని యందు విశ్వాసము నిలుపుకోలేక ప్రభువును క్రైస్తవమతంగా మార్చేశారు. వీరికి మతమూ కావాలి! మహిమ గల దేవుడూ కావాలి! అంటారు. గ్రహింపు లేని క్రైస్తవులు మార్గాన్ని మతము అంటే జీవము గల దేవుడు వీరిని ఒప్పుకుంటాడా! మనుష్యుల ఎదుట నా నామాన్ని ఒప్పుకొనని నిన్ను నేనొప్పుకోను అని దేవుని వాక్యము సెలవిస్తున్నది. ఎవరూ ఇద్దరి యజమానులకు దాసులుగా వుండనేరరని లేఖనాలు ఘోషిస్తున్నాయి. మతస్తుడుగా వుంటే సత్యము నీయందు వుండదు. సత్యం కావాలి అంటే మతమనే క్రైస్తవ్యాన్ని నీవు ఒప్పుకోకూడదు. మతములో మష్టున్నది. క్రైస్తవ్యంలో సత్యమున్నది. ఏది కావాలి? మతమా, మార్గమా కోరుకో!

(మూడవ భాగం వచ్చే సంచికలో..)

సేవకులు కావలెను
విశాఖజిల్లా రూరల్ ప్రాంతంలో సేవచేయుటకు సేవకులు కావలెను
సంప్రదించండి : 9885658246

## జనవరి ప్రాముఖ్యత.. నాడు!

➤ క్రీ.శ. 1610 గురు (జూపిటర్) గ్రహానికున్న నాలుగు ఉపగ్రహాలను గెలీలియో గెలీలి కనుగొన్నాడు. ఆ నాలుగూ 'గెలీలియో మూన్స్' గా ప్రసిద్ధి పొందాయి.

**జనవరి 7**

➤ క్రీ.శ. 1942 మోటార్ న్యూరాన్ వ్యాధితో అంగుళమైనా కదలలేని స్థితిలోనూ వీల్‌ఛెయిర్ నుంచే విశ్వం గురించిన అనేక సిద్ధాంతాలు వెలువరిస్తున్న సుప్రసిద్ధ భౌతికశాస్త్రవేత్త స్టీఫెన్ విలియం హాకింగ్ (బ్రిటన్) పుట్టినరోజు.

**జనవరి 8**

➤ ప్రవాస భారతీయుల దినోత్సవం. 1915లో ఇదే తేదీన దక్షిణాఫ్రికా నుంచి తిరిగివచ్చిన గాంధీజీ ఇక్కడే ఉండి కాంగ్రెస్‌లో చేరి భారత స్వతంత్ర్య పోరాటాన్ని ముందుండి నడిపించారు.

**జనవరి 9**

➤ క్రీ.శ. 1863 లండన్‌లో భూగర్భ రైల్వే ప్రారంభం.

➤ క్రీ.శ. 1920 నానాజాతి సమితిలో భారత్ సభ్యత్వం పొందింది.

**జనవరి 10**

➤ క్రీ.శ. 1613 సూరత్‌లో వ్యాపారం చేసుకొనేందుకు అర్థించిన ఈస్టిండియా కంపెనీకి మొఘల్ చక్రవర్తి జహంగీర్ అనుమతులిచ్చాడు.

**జనవరి 11**

➤ క్రీ.శ. 1863 వివేకనందుడి జన్మదినం. ఈ రోజున మన దేశంలో 'జాతీయ యువజన దినోత్సవం (నేషనల్ యూత్ డే)' గా జరుపుకొంటారు. వివేకానందుడి అసలు పేరు నరేంద్రనాథ దత్తు.

**జనవరి 12**

➤ క్రీ.శ. 1938 శాస్త్రసాంకేతిక విషయాలను చర్చిపెద్దలు అంగీకరించని కాలంలో డార్విన్ ప్రతిపాదించిన జీవపరిణామ సిద్ధాంతానికి చర్చ్ ఆఫ్ ఇంగ్లండ్ ఆమోదం లభించింది.

**జనవరి 13**

నూతన సంవత్సర శుభాకాంక్షలు
- సంఘకాపరి, అధ్యక్షులు, కార్యదర్శి, ముఖ్య సలహాదారుడు మరియు సంఘసభ్యులు




డేవిడ్ మెమోరియల్ బాప్టిష్టు సంఘము
నాగులాపల్లి, విశాఖ జిల్లా.
2011 HAPPY NEW YEAR



Happy New Year 2011
Rev. Piridi Paul & Family
DEM MINISTRIES
VIZIANAGARAM DIST, A.P., INDIA.
దయామయా ఇవాంజిలికల్ మినిస్ట్రీస్
విజయనగరం, ఆంధ్రప్రదేశ్, ఇండియా.



Happy New Year 2011
DR. B.MANOHAR KUMAR, PROF. S. SHANTHI DEVI
ANAKAPALLI.

*లోకోక్తులు* : భిన్నంగా ఆలోచించేందుకు సాహసించాలి. అసాధ్యాలను ఆవిష్కరించేందుకు సాహసించాలి. అన్వేషించని దారులలో పయనించేందుకు, పరిజ్ఞానాన్ని పెంచుకునేందుకు, బాధలను నివారించేందుకు సాహసించాలి. అలాగే సమస్యలతో పోరాడేందుకూ సాహసించి విజయం సాధించాలి.

*-అబ్దుల్ కలామ్*

---

ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుంది. వెతికి చూస్తే అది దొరుకుతుంది. *-పైథాగరష్*

HAPPY NEW YEAR 2011
సాహితీ సెరామిక్స్ విశాఖ-16
జ్యూయలర్స్ విశాఖ-1




PH : 0891-6588102
Sahithi Jewellers
BODWIN COMPLEX, KURUPAM MARKET, VSP -1
Sahithi Ceramics
SRI NAGAR, Nr. RAMATALKIES, VSP - 16
PH : 0891-6455880

*టిప్స్* : ❍ కూరల్లో కారం మరీ ఎక్కువగా ఉంటే అందులో కొబ్బరి, జీలకర్రను పొడిగొట్టి వేస్తే కూర కమ్మగా ఉంటుంది.

❍ దోశెపిండిలో చెంచాడు పంచదార వేసి రుబ్బితే రుచితోబాటు అవి కరకరలాడతాయి.

## సౌందర్య చిట్కాలు

❇ టేబుల్ స్పూన్ పచ్చిపాలలో దూదిని ముంచి దాంతో ముఖంపైన వలయాలుగా కదుపుతూ తుడవాలి. అలాగే గొంతు, మెడపైన పైనుండి క్రిందివైపుగా స్ట్రోక్స్ ఇవ్వాలి. పదిహేను నిమిషాల తర్వాత చల్లని నీటితో కడిగేయాలి. దీని వల్ల ముఖంపై ఉన్న జిడ్డు, మురికి, మృతకణాలు తొలగిపోతాయి.

❇ తొక్కతీయని కీరాను చక్రాలుగా కోసుకోవాలి. కీరముక్కతో ముఖం, మెడ, వీపుపైన వలయాలుగా రబ్ చేయాలి. పదిహేను నిమిషాల తర్వాత శుభ్రపరుచుకోవాలి.

**విశ్వాసుల ఇంటికి భార్యను వెంట తీసుకెళ్ళని సేవకులు లోకంలో అపార్థాలకు, అనుమానాలకు తెరతీసినట్లే. ఇక వారేం బోధించగలరు? అందువల్లే అనేకచోట్ల వివాదలొస్తున్నాయి - వైకెయార్**

నూతన సంవత్సర శుభాకాంక్షలు

HAPPY NEW YEAR 2011




బ్రదర్ మస్కు జాన్సన్

వైయస్ఆర్ హెల్త్‌లైన్ సెంటర్స్, హైద్రాబాద్

క్రైస్తవనాడు / ఎడిటర్ / వై. కనకరాజు
అన్నింటికీ ఒకటే అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.- 2, పాత డైరీఫారం,
విశాఖ - 40, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

నూతన సంవత్సర శుభాకాంక్షలు



బ్రదర్ జి.ఎస్. జాన్

బేతేల్ అసెంబ్లీ

పి.ఎం.పాలెం, విశాఖ



ఆంధ్ర సెంట్‌నరీ బాప్టిస్ట్ ఆలయము

యలమంచిలి, విశాఖజిల్లా

నూతన సంవత్సర శుభాకాంక్షలు

2011



టి.డి.యస్. కుమార్

ప్రెసిడెంట్ & బాప్టిస్టు సంఘ నాయకులు


బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు
తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com

# ప్రేమంటే...?

- వై.ఎల్. రవిరాజు

**★ దేవుడు ప్రేమాస్వరూపి; ప్రేమలేనివాడు దేవుని ఎరుగడు.**

**★ మనము దేవుని ప్రేమించితిమని కాదు, తానే మనలను ప్రేమించి, మన పాపములను ప్రాయశ్చిత్తమై యుండుటకు తన కుమారుని పంపెను ఇందులో ప్రేమయున్నది.**



'ప్రేమ'... ప్రపంచంలో ఉన్న గొప్ప మాటల్లో మొట్టమొదటి మాట! లోకంలో మనిషి కలుగుటకు మాత్రం ప్రేమ ఒక్కటే కారణమని బైబిలును బట్టి తెలుసు కుంటున్నాం. దేవుని మాట వలన ప్రకృతి మొత్తం కలిగిందని నమ్ముతున్నాం. దేవుని మాట వలన కల్గిన ప్రకృతినంతటిని మనిషి లోపర్చుకోగల్గుతున్నాడు. దానికి కారణం దేవునికి మనపై గల ప్రేమేననుట అతిశయోక్తి కాదు. అందుకేనేమో ప్రేమ శాశ్వతకాలం నిలుచును అన్న దేవుని మాట చదువునపుడు ఆ దేవుని ప్రేమ ఎరిగినవారు తమ హృదయాల్లో ఎంతో ఆనందిస్తుంటారు. ఆ ఆనందం దేనితోనూ వర్ణింపశక్యం కానిది, అందువలన వర్ణించలేము, పోల్చలేము కూడా. అంత గొప్పది దేవుని ప్రేమ. మన ప్రేమలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు గాని దేవుని ప్రేమలో అందరూ సమానులే. ఉదాహరణకు మనం మన పిల్లలను ఒకలా ప్రేమిస్తాం. పొరుగు వారి పిల్లలను మరోలా ప్రేమిస్తాం. మన కుటుంబంలో వ్యక్తులపై చూపే ప్రేమలోనే ఎన్నో వ్యత్యాసాలు, కొందరిని అమితంగా ప్రేమిస్తే, మరికొందరిని పరిమితంగా ప్రేమిస్తుంటాం. దేవుడు 'ప్రేమ' అనే ఒకేఒక్క పదంతో ఎంతో అప్యాతాను రాగాలను పంచుతుంటే మనం మాత్రం ప్రేమలో రకాలు చూపుతుంటాం. ఎందుకింత తేడా వస్తుందని ఆలోచిస్తే అట్టి వారు దేవున్ని సరిగ్గా అర్థం చేసుకొనక పోవుటయేనని భావించొచ్చు. దేవుని మనస్సు ఎరుగని ప్రతి ఒక్కరు చేస్తున్న పనే ఇది. మరి మనం దేవునిలా అందరిని ఒకేలా ప్రేమించలేమా? అంటే అది చాలా కష్టతరంగా కన్పిస్తుంది. దేవునిలో పూర్తిగా లీనమైనవారు మాత్రవే అందరిని ఒకేలా ప్రేమించగలరు. 2000 సంవత్సరాల క్రితం దేవుని ప్రేమను లోకానికి చూపిన నాధుడు యేసుక్రీస్తు. ఆయన ప్రేమ అప్పటి వారికి అర్థంకాక ఆయనను శిలువ వేసారు. ఆయన ఉన్నంతవరకు ఆయన శిష్యులకే ఆయన ప్రేమ ఎట్టిదని అర్థంకాలేదు కాబట్టే సంఘానికి రాయి అనబడిన పేతురే నాకు ఆయన ఎవరో తెలియదని ముమ్మారు చెప్పారు. పేతురు అలా చెప్పినా.... యేసుక్రీస్తు ప్రేమ శాశ్వతమైనది కాబట్టి చనిపోయి పున:రుత్థానుడై వారిదగ్గరకువచ్చి, బలపర్చి, తన పరిశుద్ధాత్మను అనుగ్రహించి, వారిని ధైర్యపరచి ముందుకు సాగించారు. చూసారా దేవుని ప్రేమ ఎంత గొప్పదో. అదే మనమైతే ఆపదలో ఉన్నప్పుడు ఎవరైన మనకు తెలిసిన వారు మాకు మీరెవరో తెలియదు అని చెప్తే వారిని దూషించుటే కాక వారు ఇకమీదుట ఎప్పుడు కనబడిన వారిని ఏదో ఒక మాటంటూ కించపర్చుటకు ప్రయత్ని స్తుంటాం. ఇప్పుడు అర్థమైయిందా దేవుని ప్రేమకు, మనిషి ప్రేమకు ఎంత తేడయో! ఒక సారి ఆలోచించండి. దేవుని ప్రేమ గురించి ఎంత ఆలోచించినా తరగదు. మనలను ఆయన ప్రేమించినట్లు మనం ఆయన్ను ప్రేమించలేము. అందుకే నీ పొరుగువారిని ప్రేమిస్తే నన్ను ప్రేమించినట్లేనన్న ఆయన తన ఉద్దేశాన్ని బైబిలు మనకు బయల్పర్చింది. పొరుగు వారినే మనం ప్రేమించలేక వారిని ద్వేషిస్తే దేవున్ని మనం ఇంకేం ప్రేమిస్తాం. పొరుగు వారికి మనం సహాయం చేస్తున్నాం కదా అని అనుకుంటే పొరపాటే. మనలను మనం ఎలా ప్రేమిస్తున్నావెా అలాగే పొరుగువారిని ప్రేమించాలని దేవుని కోరిక. దేవుడు కొరుకొనే ప్రేమ కూడా అదే. ఇంకో విషమేమిటంటే ప్రేమ అనేది ఒకవైపే ఉంటుందని గ్రహించాలి. దేవుడు ప్రేమించినట్లు మనం దేవుని ప్రేమించలేము. అదే విధంగా తల్లిదండ్రులు పిల్లలను ప్రేమించినట్లు పిల్లలు తల్లిదండ్రులను ప్రేమించలేరు. ఒకవేళ పిల్లలు తల్లిదండ్రులను ప్రేమించినా తల్లిదండ్రుల ప్రేమ కన్నా అది తక్కువే. అలాగే దేవుడు మన పై చూపుచున్న ప్రేమ కంటే మనం దేవుని మీద చూపుతున్న ప్రేమను ఒక్క శాతంతో కూడా పోల్చలేమని గ్రహించుకుందాం. ఆయన ప్రేమకు పాత్రులంగానే ఉండాలి గాని ఆయన ఉగ్రతకు పాత్రులంగా కాదు. ఒక్కసారి ఆలోచించుకోండి!

## చాకిరేవు

-ఎడిటర్

# టి.వి. బోధకుల దాడిలో..!

## విశ్వాసులు ఎదిగేదెప్పుడు?

### టి.వి.ల్లో ఘనమైన(?) బోధలు! లోకంలో సాక్ష్యంలేని బ్రతుకులు

**ఇది అనేక మంది బోధకుల ప్రస్తుత పరిస్థితి** (వారి తప్పుడు బోధలు, సాక్ష్యాలు వీలునుబట్టి ఇస్తాం.)

క్రైస్తవ విశ్వాసాన్ని గూర్చి బలపర్చే చానళ్లు తెలుగులో ఉండుట సంతోషమే! బోధకులూ ఎక్కువౌతున్నారు. ఇదీ సంతోషించదగ్గదే!! కాని విశ్వాసుల్ని 'డబ్బులడక్కుండా' బోధించేవారున్నారా?! అంటే లేరనే చెప్పాలి. వీరు బోధిస్తారట. అదీ వీరికి నచ్చినట్లు. వీరికి మాత్రం స్పాన్సర్ విశ్వాసులు చెయ్యాలట. ఇదేం చోద్యం. స్పాన్సర్‌షిప్ ఏమైనా తక్కువా అంటే కానేకాదు. ప్రతీప్రోగ్రాం వేల రూపాయాల్లోనే ఉంటుంది. విశ్వాసుల్లో అంత డబ్బుపెట్టగలిగినవారు, లేనివారూ ఉంటారుగా. ఉన్నవారు పెట్టగలరు. మరి లేనివారి సంగతో? లేకపోతే మానేస్తారు. అమాత్రానికే ఇలా వ్రాయాలా అని మీలో కొందరనుకోవచ్చు. అలా భావించేవారు గమనించాల్సింది ఒకటుంది. టి.వి.లో ఆయా బోధకులు స్పాన్సర్‌షిప్‌ను గూర్చి చెబుతున్నప్పుడు ప్రభువు మిమ్మును ప్రేరేపిస్తే అనో లేక ప్రేరేపించిన కొలదీ అంటుంటారు. ఇది చాలా అసంబద్ధమైన సంగతి. స్పాన్సర్ చేయలేని బీద విశ్వాసుల మనోభావాలు ఈ విషయంలో ఎంతో దెబ్బతింటున్నాయన్న చర్చలు వీరికి వినపడట్లేదా లేక వీరు వినపడనట్లు చెవులు మూసుకుంటున్నారా? ఆలోచించాలి. బీదలు ఇవ్వలేకపోతే వారిని ప్రభువు ప్రేరేపించనట్లా? టి.వి.లో కన్పడే ప్రతి బోధకుడు అంతో ఇంతో 'ఈ లోకంలో' సమకూర్చున్నవారే! కాదనగలవారెవ్వరు? వీళ్లేమో కూర్చుకుంటారు. టి.వి.లో వీళ్లను వీళ్లు హైలెట్ చేసుకుంటుంటారు. వీరి ప్రోగ్రాంలను మాత్రం ఇతరులు స్పాన్సర్ చెయ్యాలనుట ఏం భావ్యం? సాధారణంగా అందరు టి.వి.బోధకులు లోకంలో 'స్థిరపడిన' పాస్టర్లులేక మినిస్ట్రీల అధిపతులే. వీరిచే నడిపింపబడే విశ్వాసులుంటారుగా.. వాళ్లివ్వరా? ఇస్తారు. వీళ్లకేమో అవీకావాలి, ఇవీ కావాలి. ఏదీ వదలం అన్న చందాన వీరి ఆలోచనలుంటాయి. కొందరు టి.వి. బోధకులైతే బీదవాడు స్పాన్సర్ చేసాడు ఆశీర్వదించబడ్డాడు. నిరుద్యోగి స్పాన్సర్ చేసాడు ఉద్యోగం వచ్చిందని చెప్తుంటారు. విశ్వాసులూ! అలా వారు చెప్పే మోసకరమైన మాటలను నమ్మకండి. ఇలా చాలా చవుకబారు కబుర్లు చెప్తూ ఎందరో అమాయకులను ప్రలోభపెడ్తున్నారని అనేక ప్రాంత కాపర్లు వాపోతున్నారు. మా విశ్వాసులు వీళ్లకు పంపించేస్తున్నారు. అందువల్ల సంఘాల్లో కానుకలు తగ్గిపోతున్నాయి. తద్వారా మా సేవ కుంటుబడుతుందని వేదన కూడా చెందుతున్నారన్న చర్చలు ఆంధ్రా అంతటా జరుగుతున్నాయి. టి.వి.బోధకుల మాటల్లో అనేక చోద్యాలు కన్పడుతుంటాయి. అవెలా ఉంటాయంటే... మా సంఘానికి వచ్చి కానుకిస్తానని, ప్రోగ్రాంని స్పాన్సర్ చేస్తానని ప్రార్థిస్తే ఉద్యోగం వచ్చిందని చెప్తుంటారు. యేసుని ప్రార్థిస్తే ఉద్యోగం వచ్చిందని మాత్రం చెప్పరు. ఇలా ఉంటాయి అత్యాశాపరుల ధుర్బోధలు. మీరు ఇప్పటికెన్నిసార్లో వినే ఉంటారు. వీరి ఆధ్వర్యంలో నడిపింపబడే సంఘం పేరునే ప్రఖ్యాతిపరచుటకు సాయశక్తులా ప్రయత్నిస్తుంటారు. అంతే గాని అందర్నీ నడిపే దేవుడే గొప్పవారని చెప్పుట, దేవునివైపు వ్యక్తుల్ని తిప్పుట కన్పడట్లే! విశ్వాసులను దేవునిని మాత్రమే ఘనపర్చువారిగా మార్చేదెప్పుడు? ఆలోచించాలి. ప్రసంగం అరగంట. అందులో అత్యధిక సమయం వీరిని గూర్చి, వీరి ప్రజ్ఞాపాటవాల్ని గూర్చి చెప్పుటకే అధిక సమయం కేటాయించుట చూస్తున్నాం. ఇక మిగిలిన ఆ కొంత సమయం కూడా లోకచర్చలతో కూడిన కథలు, కథనాలు, పనికిమాలిన ఉపమానాలు నిండుకొని వాక్యాన్ని వెనక్కి నెట్టివేయుట కూడా చూస్తున్నాం. ఇది దేవునిలో భ్రష్టత్వం. అందరూ అలాగని కాదుగాని కొందరు టి.వి. బోధకులు వాక్యానికి ప్రాముఖ్యతనిస్తూ చెబుతున్నారు. ఇది హర్షించదగిన పరిణామం. ఈ మంచి చెడులను బేరీజు వేస్తూ దేవునిలో ఎదుగుటకు వ్యక్తుల్లోనైనా, విశ్వాసుల్లోనైనా ఎందరికి లేఖనావగాహనుంటుంది. అనేకమందిలో లేఖనాలయందు అవగాహన ఉండదు. కాబట్టి ఆయా బోధకులు ఏం బోధించినా అదే నిజమని నమ్మి వాటిని గుడ్డిగా అనుసరిస్తున్నవారు కూడా ఉంటారు. అందువల్ల స్వప్రయోజనాలను ఆశించి ధుర్బోధలు బోధించే బోధకుల మాటలను నమ్మి అమాయకులైన అనేకమంది మోసపోతూ తమ కష్టార్జితాన్ని పోగొట్టుకొంటున్నారని వినికిడి. లేఖన పండితులైతే ఇట్టి బోధకుల్ని గూర్చి చెప్తూ... వీరి బోధలను నమ్మేవారు ప్రభువన్నట్లు గుడ్డివాడు గుడ్డివాడికి త్రోవచూపితే ఇద్దరు గుంటలో పడతారన్న లేఖనం గుర్తుచేస్తున్నారు. కాబట్టి ఇకపై అందరూ ఎరిగేందుకు **" ప్రతి బోధకుని బోధలను లేఖనాల ప్రకారం సరిచూస్తూ సామాన్యులకు సహితం అర్థమైయేట్లు వివరించ సంకల్పించాం. ఆయా బోధకుల ఫోటోలు, వారు ఛానల్లో బోధించే సమయం స్పష్టంగా ఇస్తూ వారి తప్పులను ఖండిస్తూ వివరిస్తాం."** అవి చదివి విశ్వాసులు దేవునిలో అనగా వాక్యంలో మాత్రమే బలపడి అట్టి ధుర్బోధకుల ఆటకట్టించాలి. వారిని వారి ధుర్బోధల్ని నిలబెట్టి ప్రశ్నించండి. అందుకు క్రైస్తవనాడు మీకెప్పుడు తగు సహాయం అందిస్తుంది.**" క్రైస్తవనాడు పాఠకులు ధుర్బోధకుల్ని ఎదిరించే క్రీస్తు పరిచారకులవాలన్నదే మా ఆకాంక్ష."** ఆంధ్రా అంతటా క్రైస్తవనాడుకు ఇప్పటికే ఎందరో అట్టివారు గలరు. ఇకపై మార్చి నెల నుంచి వరుసగా మన క్రైస్తవనాడులో వాటి వివరాలు, ఆయా బోధకుల ప్రజ్ఞాపాటవాలు, లోకచతురోక్తులతో అధికసమయం వారెలా వ్యర్థం చేస్తూ తమ పబ్బం గడుపుకొంటున్నారో చదవండి. దేవునికోసం మాత్రమే బ్రతకండి. మీ గురించి మీరే ప్రార్థించుకొనుట అలవర్చుకోండి. మీ ప్రార్థన దేవుడు తప్పక వింటారు. ఆయనకెటువంటి పక్షపాతం లేదని గ్రహించండి. ఎవరో ప్రార్థిస్తారని తద్వారా మీకేదో అయిపోతుందన్న భ్రమలో జీవించకండి. మీరు ప్రార్థన కోరే సమయానికి ఆ బోధకుడు లభ్యంకాకపోతే మిమ్మల్నెవరు కాపాడతారు? ఆలోచించండి. అందువల్ల మీరు అనుకున్న సమయమేదైనా, ప్రార్థించే అవసరమేదైనా, వినే దేవునినే మనం కలిగి ఉన్నామన్న సంగతి ప్రతిక్షణం గుర్తుంచుకోండి. ప్రార్థనకు జవాబిచ్చుట దేవుని ఇష్టం. మనకు ఏవి అవసరమో అవి మాత్రమే ఇచ్చే వారే మన కన్నతండ్రియైన దేవుడు. ప్రార్థించడం మీకు రాదనుకోకండి. మన హృదయాంతరంగాల్ని ఎరిగి మనల్ని గూర్చి ప్రార్థించి మనకు అవసరమైనవి తన ఇష్టప్రకారం ఇచ్చే దైవ కుమారుడైన క్రీస్తే మనకు తోడు. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు ప్రభువే మన కోసం దేవుని నిరంతరం వేడుతున్నారని లేఖనాలయందు చూడగలుగుతున్నాం. కాబట్టి లేఖనాలను నమ్మండి. లేఖనాలయందు మాత్రమే బలపడండి.

**2011 మార్చి నెల నుండి సంచలనాత్మక వివరాలు.. చదవండి! వాక్యంలో బలపడండి!! మా కోసం ప్రార్థించండి!!!**

**లోకోక్తి :** కష్టించి పనిచెయ్యడం ద్వారా మనిషి తన కష్టాలను మరిచిపోగలడు - సిసిరో




## అధ్యక్షుడు, సంఘపెద్ద, సంఘ నాయకులు ఏ పేరేతైనేం... ఇలా ఉండరాదు!

- ❑ సంఘ సొమ్ములు దొంగలెక్కలతో, కమీషన్లతో దోచుకొనువారిగా
- ❑ ఇద్దరు ముగ్గురు పెళ్లాలు గలవారిగా
- ❑ మోసగాళ్లుగా, బైబిలు జ్ఞానమెరుగనివారుగా
- ❑ బైబిల్లో గల విషయాలెరుగని పిల్లలు గలవారిగా
- ❑ లోకస్థులు తమ బతుకులను ఎరుగకున్నా...కనీసం ఉంటున్న వీధిలోనైనా మంచి సాక్ష్యంలేకున్నవారిగా
- ❑ 'కుటుంబం' దేవునిలో సాక్షులుగా కనబడని విధంగా
- ❑ మా బతుకులు ఇలా బతుకుతున్నాం అని లోకానికి నిర్భయంగా చెప్పలేనివారిగా
- ❑ మన ప్రభువైన యేసుక్రీస్తు వారిని తమ పరిధిలోనున్న వారికైనా ప్రకటింపనివారుగా

**పైకోవకు చెందినవారు ఎలా ఉండాలన్నదానిగూర్చి అనేక సంగతులు దేవుని వాక్యంలో చూడగలం. బైబిల్లో వాటిని చదివి గ్రహించి ఎరుగుటే ఆశీర్వాదం. దేవుని తీర్పు వాక్యాన్ని బట్టియే ఉంటుంది. తీర్పులోనికి అట్టివారు రాకూడదన్న కోరికే ఈ వివరణ. అందరూ దేవుని వాక్యంలో తమ బ్రతుకులను సరిచేసుకొని తీర్చిదిద్దుకోవాలన్నదే వాక్యప్రేమికుల ఆకాంక్ష. దాన్నే క్రైస్తవనాడు మరోసారి ఈ విధాన గుర్తుచేస్తోంది.**

# క్రైస్తవనాడు ఉపకార్యాలయాలు

**అతిత్వరలో.... హైద్రాబాద్, సికింద్రాబాద్ మరియు మెదక్ జిల్లా వాసులకు అందుబాటులోకి రానున్నాయి. చిరునామాలు తదుపరి సంచికలో ప్రకటిస్తాము.**

**మా కోసం ప్రార్థించండి!  సహకరించండి!!  మా సహవాసం పొందండి!!!**

## భర్తల్లేనప్పుడు విశ్వాసుల ఇండ్లలో కనిపిస్తున్న కాపర్లు?!

## 'బాప్తిస్మం' అంటేనే చాలు నూతన విశ్వాసుల్ని బెంబేలెత్తిస్తున్న కాపర్లు ?

**వివరణ రాబోవు సంచికల్లో...**

# క్రీస్తు దీవెన పండుగలు

❑ **సేవకులు ఇచ్చుట అలవర్చుకోవాలి : డా.పి.జె. స్టీఫెన్‌పాల్**

**జనవరి 9, విశాఖపట్నం :** స్థానిక సుబ్బలక్ష్మి కళ్యాణమండపంలో డా. స్టీఫెన్ పాల్ ప్రసంగికునిగా సభలు జరిగాయి. విశాఖవాసులు అనేకులు పాల్గొని సభను విజయవంతం చేసారు. డా. స్టీఫెన్‌పాల్ తన ప్రసంగంలో సువార్త సర్వలోకానికి అనేక రకాలుగా ఇప్పటికే అందిందన్నారు. అందువల్ల ఇకపై ఎవరైనా ప్రభువురాకడ సభలే జరపాలన్నారు. ప్రభువురాకడను ప్రకటించాలన్నారు. వేదికపై స్వస్థతలను గూర్చి, దయ్యాల విడుదలను గూర్చి కొందరు విశ్వాసులను సాక్ష్యులుగా చూపారు. ఇప్పటివరకు విశాఖలో ప్రతినెల గురజాడ కళాక్షేత్రంలో ఈయన సభను జరిపేవారు. ఇకపై ఆదివారపు ఆరాధనలతోబాటు సభలను కూడా సుబ్బలక్ష్మిలోనే జరుపుతారని తెలుస్తోంది. ఈ విషయమై విశాఖ కాపర్లలో గలిబిలి మొదలైంది. అందును గూర్చి డా. స్టీఫెన్ పాల్ విశ్వాసులు ఎవరిసంఘాలకు వారే వెళ్లాలని చెప్పారు. ఇందులో బలవంతమేమీ లేదన్నారు. అనాటి బోధలో సేవకులు ఇచ్చుట అలవర్చుకోవాలన్నారు. తాను ఇచ్చుట అలవర్చుకున్న తరువాత ఎంతగానో ఆశీర్వదించబడ్డానన్నారు. ఇచ్చుట అలవాటు లేనివారు దేవునిలోను, లోకంలోను వర్ధిల్లుటకు అవకాశం శూన్యమన్నారు.





లోకోక్తి : ఎల్లవేళలా ఉల్లాసంగా ఉండడమే అసలైన జ్ఞానానికి చిహ్నం. - రవీంద్రనాథ్ ఠాగూర్

క్రైస్తవనాడు / ఎడిటర్ / వై. కనకరాజు
అన్నింటికీ ఒకటే అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.- 2, పాత డైరీఫారం,
విశాఖ - 40, ఆంధ్రప్రదేశ్, ఇండియా.

బైబిలుపై అనేకులు లేవనెత్తిన సందేహాలకు, ప్రశ్నలకు జవాబులు తెలుసుకోవాలని ఉందా ..? అయితే చూడండి...
www.christavanaadu.com


Rev.& Mrs. V. Sukumar (Founder)


Grand Son
Ben Joshua


Grand Daughter
Iris Esther

KARUNA NILAYAM
VOLUNTARY ORGANIZATION
(Estd. : 1979)
Neelayamma Sathram, Dakhamarri Jn., Bheemunipatnam Mandal, Visakhapatnam Dist.
Andhara Pradesh, South India. email : sukumar46@rediffmail.com










★ సంతోష హృదయము ముఖమునకు తేటనిచ్చును.
★ వారి ముఖలక్షణమే వారిమీద సాక్ష్యమిచ్చును












దేవుని మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయపడుచున్నాము. (రో.జై.)

దేవుడు వారి అపరాధములను వారిమీద మోపక క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరచుకొనుచు, ఆ సమాధానవాక్యమును 'ప్రచురించుట' మాకు అప్పగించెను. (రో.జై.)






*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Near Balaji Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*